


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి: 12 సంచిక: 105 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 28 శనివారం,జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

### క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం

హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.



# 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

○ అహ్మదాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ

○ వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా





న్యూఢిల్లీ, జూన్27 (సమయజ్యోతి):

ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి.

## 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు

### వీరి సమస్యలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

### మాజీమంత్రి హరీష్ రావు విమర్శ

సంగారెడ్డి,జూన్27(సమయజ్యోతి):

ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం హరీష్‌రావును కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ జీవితాలు దయనీయంగా మారాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడాలని వారు కోరారు. సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని మండపడ్డారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు.ఆటో కార్మికులు తమ ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారని హరీష్‌రావు అన్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆటో కార్మికులు తమ కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ మాట్లాడిందని గుర్తుచేశారు.



# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

### జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్



హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):

మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



# నిన్న జూరాల.. నేడు మంజీర

- సర్కార్ అసమర్ధతకు నిదర్శనం
- మాజీమంత్రి కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):

జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

### ఆర్ఎస్ఎస్ నేత వ్యాఖ్యలతో ముసుగు తొలగిందన్న రాహుల్



న్యూఢిల్లీ,జూన్27(సమయజ్యోతి):

రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను తీసేయాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ హోసబాలే చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి కారణమయ్యాయి. బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ ఈ పదాలను కొనసాగించడంపై చర్చకు పిలుపునిచ్చిన తర్వాత ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్లీ తొలగిపోయింది.' అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాజ్యాంగం వారికి కోపం తెప్పిస్తుంది ఎందుకంటే అది సమానత్వం, లౌకికవాదం మరియు న్యాయం గురించి మాట్లాడుతుంది. రాజ్యాంగాన్ని కోరుకోవడం లేదు? వారికి మనుస్మృతి కావాలి.' అని ట్వీట్ చేశారు. 'వారు అణగారిన మరియు పేదల హక్కులను తొలగించి వారిని మళ్ళీ బానిసలుగా చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజ్యాంగం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి లాక్కోవడం వారి నిజమైన ఎజెండా. ఆర్ఎస్ఎస్ ఇలాంటి కలలు కనడం మానేయాలి. మేము వారిని ఎప్పటికీ విజయవంతం కానివ్వము' అని అన్నారు. 1976లో రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే డిమాండ్ చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని పార్లమెంటులో

# లేవనెత్తుతా

### కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలు కెళ్లాల్సిందే: కొండా



హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలుకు వెళ్లాల్సిందేనని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ నేరం తక్కువ చేసి చూడరాదన్నారు. ట్యాపింగ్ పై ఫిర్యాదు చేసినందుకే తనపై తప్పుడు కేసులు పెట్టారని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు వెళ్లాలన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ని అధికారులు ప్రశ్నించారు. వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ నిరూపించేందుకు అవసరమైతే కేంద్రం సాయంతీసుకోవాలన్నారు. 'ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌కు శిక్షపడాలి. గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయ్యింది. దీనిపైగతంలోనూ నేను ఫిర్యాదు చేశాను' అని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అధికారులు కూడా గుర్తించారు. సీడీఆర్ లిస్టులో ఆయన నంబర్ ఉన్నట్లు సిట్ తెలిపింది.

# సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం

**కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగునీటి రంగం సంక్షోభంలోకి వెళ్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు.

బనకచర్లపై పీపీటీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. డైవర్షన్ కోసమే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. 2016 ఎజెండా మినిట్స్‌పై రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రా కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని.. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని 2016 మీటింగ్‌లో ఆయన చెప్పారని గుర్తుచేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మీటింగ్‌లో ప్రభుత్వం తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. విషయం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి బూతులు ఎత్తుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పోరేషన్ ఏర్పడలేదని, టెండర్లు పిలివలేదని చెప్పుకొచ్చారు. చేతులు కాలినాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ తీరుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. మంజీర డ్యాం ఆప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌ల్లో పగులు వచ్చాయి. పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయి. ఇవేవి ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మేడిగడ్డలో 85 పియ్యర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు.. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు.

# కన్యాకుమారిలో కుండపోత వర్షం

**చెన్నై,జూన్27(సమయజ్యోతి):**

తమిళనాడు కన్యాకుమారి జిల్లాలో గురువారం రాత్రి నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. మీనాక్షిపురం రోడ్డు, కోట్టార్ రోడ్డు, అసంబు రోడ్డు తదితర రహదారులలో మోకాలి లోతున నీరు ప్రవహించింది. విద్యార్థులు గొడుగులు పట్టుకుని వెళ్లారు. సుశీంద్రం, అంజుగ్రామం, మయిలాడి, కొట్టారమ్ తదితర ప్రాంతాల్లోనూ చెదురుముదురుగా వర్షాలు కురిశాయి. కాళికేశం, గిరిప్పారై ప్రాంతాల్లో వరద పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పేచ్చిపారై, పెరుంజాని, సిత్రారు జలాశయాల పరివాహక ప్రాంతాల్లోనూ భారీగా వర్షాలు కురిశాయి. పేచ్చిపారై డ్యాంలో గురువారం ఉదయం నీటిమట్టం 44.21 అడుగులకు చేరింది. డ్యాంలో సెకనుకు 1285 ఘనపుటడుగుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి సెకను 753 ఘనపుటడుగుల చొప్పున దిగువకు వదులుతున్నారు. పెరుంజాని డ్యాంలోను నీటిమట్టం 69.45 అడుగులకు పెరిగింది. డ్యాంలోకి సెకనుకు 900 ఘనపుటడుగుల చొప్పున జలాలు ప్రవేశిస్తున్నాయి. ఈ వర్షాల వల్ల కాళికేశం, గిరిప్పారై, తడింగారోహణం ప్రాంతాల్లోని రబ్బరు తోటల్లో అడుగులోతున నీరు ప్రవహిస్తోంది. దీనితో రబ్బరు కోత పనులు ఆగిపోయాయి.

# పేద విద్యార్థుల ఆకలి మంటలు

**భోజనం పెట్టకుండా గోస పెడుతున్నారు: కెటిఆర్**

**హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 'అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట .. హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజీ నారాయణరావు చెప్పినట్లు తెలంగాణలో పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందాల పోటీల్లో విందులకు ప్లేటు భోజనం రూ.లక్ష, వేములవాడలో కాంగ్రెస్ సభకు ఆలయ ఆదాయంతో ప్లేటు భోజనం రూ.36 వేలు, ఒక్కో పట్టుపంచెకు రూ.10 వేలు ఖర్చు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయా ల్లో విద్యార్థులకు కనీసం పట్టెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అంటూ వందల కోట్లు దండుకునేందుకు టెండర్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉన్న గురుకులాలు, విశ్వవిద్యాలయాలలో భోజనం పెట్టకుండా గోస పెడుతున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది. నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ.. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారి విద్యార్థులను అవస్థలు పెడుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో విద్యార్థి జాగో.. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

మొదటిపేజీ తరువాయి

# నిన్న జూరాల.. నేడు మంజీర

స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆప్రాన్ కొట్టుకుపోవడం, స్పిల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్–బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మం. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

**ఇ-టెండర్ ఆహ్వానించడం గమనించండి (http://ireps.gov.in ద్వారా)** PUB/0776

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, కన్స్ట్రక్షన్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ రెండు ప్యాకెట్ వ్యవస్థలో ఈ క్రింది పనుల కోసం భారత అధ్యక్షుడి తరపున ఇ-టెండెండర్‌ను ఆహ్వానిస్తుంది.

Sl. నం 1. నోటీసు ఆహ్వానించడం టెండర్ నెం: E29CTRDSC_04-2025-26, తేదీ: 26-06-2025. పని పేరు: టెండర్ నం. E29CTRDSC_04-2025-26, తేదీ. 26-06-2025. "2x25kv యొక్క డిజైన్, సరఫరా, అంగస్తంభన, పరీక్ష మరియు ఆరంభం, 50Hz సింగిల్ ఫేజ్ A.C. 65 చదరపు మీటర్ల కాటెనరీ మరియు 107/150 చదరపు. ఎంఎం హెచ్‌డిజి కాప్రెట్ కాంటాక్ట్ వైర్, ఎల్‌టి సప్లై ట్రాన్స్ఫార్మర్ స్టేషన్లతో ట్రాక్షన్ ఓవర్‌హెడ్ పరికరాలు "1. పార్బని - పార్లీ వైజ్నాథ్ విభాగం మరియు మధ్య రెట్టింపుగా గంగాఖర్ యార్డ్ వద్ద ప్రతిపాదిత యార్డ్ ఏర్పాట్లు మరియు ప్రతిపాదిత యార్డ్ ఏర్పాట్లు ఉన్నాయి.
2) ముద్ఖేడ్ జంక్షన్ వద్ద ముద్ఖేడ్ బైపాస్ లైన్ ముద్ఖేడ్ ఆదిలాబాద్ మరియు ముద్ఖేడ్ సికింద్రాబాద్ పంక్తులను ముద్ఖేడ్ యార్డ్ నుండి బై-పాస్ వరకు రెట్టింపు రేఖతో సహా దక్షిణ సెంట్రల్ రైల్వే యొక్క నాండెడ్ డివిజన్లో సగుతబాద్ ముగింపులో బయలుదేరాడు. వివరాలు: అంచనా ఖర్చు: 15,12,09,525,76 ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ / బిడ్ సెక్యూరిటీ: రూ.: 9,06,100.00 /- డాక్యుమెంట్ ఖర్చు: ఆన్‌లైన్ టెండర్ పత్రాన్ని ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తి కాలం: 09 నెలలు. ముగింపు తేదీ: 25-07-2025 15:00 గంటలకు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in కు లాగిన్ అవ్వండి
2) బిడ్డర్ IREPS.gov.in ద్వారా బిడ్ భద్రతను అందించాలి లేదా షెడ్యూల్ చేసిన వాణిజ్య బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి బ్యాంక్ గ్యారెంటీ బాండ్‌గా సమర్పించాలి. బ్యాంక్ గ్యారెంటీ బాండ్ అనుబంధం-VII ప్రకారం ఉంటుంది మరియు బిడ్ చెల్లుబాటు కాలానికి మించి 90 రోజుల వ్యవధిలో చెల్లుతుంది. డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మాన్యువల్ చెల్లింపు, బ్యాంకర్లు చెక్, డిపాజిట్ రసీదులు, ఎఫ్‌డిఆర్ మొదలైనవి అనుమతించబడవు.
3) టెండరర్ టెండర్ సమర్పణ వ్యవధిలో టెండరర్ వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు, ఇది టెండర్ మూసివేయడానికి పదిహేను రోజుల వ్యవధి.
4) టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభమయ్యే తేదీ వరకు టెండరర్ ఏదైనా కొరిగాజెండా (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడింది) కోసం చూడాలి.

**టెండర్ నోటీసు నంబర్ 63 నుండి 66_DRM_WHYB_25 తేదీ: 26-06-2025.** PUB/0777

భారత అధ్యక్షుడు, డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే తరపున, సెకండబాద్ 18-07-2025 యొక్క 15:00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఈ క్రింది పనుల కోసం ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తుంది.

టెండర్ నం: 63 DRM W HYB 25. పని పేరు హైదరాబాద్ డివిజన్ టెన్డం పిట్ వీల్ లాథేకు బదులుగా పారుదల పనులను మార్చాలని ప్రతిపాదించింది, షెడ్లలో అంతస్తులు కుంచించుకుపోతాయి మరియు టిఎస్ఎమ్ఎ/MLY వద్ద షెడ్లకు మరమ్మతులు. సుమారు విలువ రూ. 2,31,10,743 ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. : 2,65,600/-

టెండర్ నం: 64 DRM W HYB 25. పని పేరు స్టాఫ్ క్వార్టర్స్ యొక్క ప్రతిపాదిత నిర్మాణం TY -II - 08 NOS (మెదక్ - 3, WDR - 3 మరియు AKE - 2) మరియు TY -III - 10 NOS (మెడక్ - 2 NOS, WDR -4 NOS మరియు AKE -4) మరియు ORH. సుమారు విలువ రూ. 6,15,63,090 ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. : 4.57800/-.

టెండర్ నం: 65 DRM W HYB 25. పని పేరు: సెకండరాబాద్ - ధోన్ విభాగం: ప్రతిపాదిత బొటనవేలు బ్యాంకోండ్ సెస్ వెడల్పు / మరమ్మతులు సెకండబాద్ మరియు ధోన్ స్టేషన్ల మధ్య (1) టిఎఫ్ టిఆర్ - 12.02 కిమీ, (2) సెస్ మరమ్మతులు - 192000 కమ్). సుమారు విలువ రూ. 9,20,87,116/-. ఎర్నెస్ట్ మనీ డిపాజిటర్స్. : 6,10,400

టెండర్ నం: 66 DRM W HYB 25. పని పేరు: సెకండరాబాద్ - ధోన్ విభాగం: ప్రతిపాదిత బొటనవేలు బ్యాంకోండ్ సెస్ వెడల్పు / మరమ్మతులు సెకండబాద్ మరియు ధోన్ స్టేషన్ల మధ్య (1) టిఎఫ్ టిఆర్ - 12.02 కిమీ, (2) సెస్ మరమ్మతులు - 192000 కమ్). సుమారు విలువ రూ. 9,20,87,116/-. ఎర్నెస్ట్ మనీ డిపాజిటర్స్. : 6,10,400

సీనియర్ డెన్ / కో - ఆర్డ్ / హైదరాబాద్.

A0961

మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించండి


# ఖమేనీని అంతమొందించాలని అనుకున్నాం

**ఇజ్రాయిల్ రక్షణ మంత్రి సంచలన ప్రకటన**

**టెల్‌అవీవ్,జూన్27(సమయజ్యోతి):**

ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య యుద్ధం ముగిసింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణతో 12 రోజులుగా సాగిన యుద్ధానికి తెరపడింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. అయితే, ఈ యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతమొందించాలనుకున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. అయన కోసం తీవ్రంగా గాలించినట్లు తెలిపింది. అయితే, ఖమేనీ అత్యంత సురక్షితమైన బంగర్‌లోకి వెళ్లిపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైనట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తాజాగా తెలిపారు. ఓ పబ్లిక్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాట్జ్ మాట్లాడుతూ.. 'ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతం చేయాలనుకున్నాం. ఇందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశాం.


ఎక్స్‌ట్రార్డినరీ
పార్ట్-2 -సెక్షన్ 3 -సబ్ సెక్షన్ (II)

**రైల్వే మంత్రిత్వ శాఖ (సౌత్ సెంట్రల్ రైల్వే)** PUB/0780

**నోటిఫికేషన్**

సికింద్రాబాద్, 23 జూన్ 2025

S.O.2785 (ఇ) అయితే, రైల్వేస్ మంత్రిత్వ శాఖ (రైల్వే బోర్డ్), సంఖ్య, S.O 5046 (ఇ) లో భారత ప్రభుత్వం యొక్క నోటిఫికేషన్ ద్వారా, 22 వ 5046 (ఇ) నాటి 22 వ, 2024 నాటి 2024, ఇండియా, ఎక్స్‌ట్రార్డినరీ, పార్ట్ II, సెక్షన్ 3 సబ్ సెక్షన్ (II) రైల్వే యాక్ట్, 1989 (1989) లోని సెక్షన్ 20 (ఎ) లోని సెక్షన్ (ఎల్), స్పెషల్ రైల్వే ప్రాజెక్ట్ యొక్క అమలు, నిర్వహణ, నిర్వహణ మరియు ఆపరేషన్ కోసం ఈ నోటిఫికేషన్‌కు అనుసంధానించబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న భూమిని కొనుగోలు చేయాలనే ఉద్దేశ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది, అవి ముధేడ్ - టెలింగనా రాష్ట్రంలో నిర్మల్ జిల్లాలో ధోన్ రెట్టింపు ప్రాజెక్ట్.
మరియు అయితే, చెప్పిన నోటిఫికేషన్ యొక్క పదార్థం దినపత్రిక వార్తాపత్రికలలో ప్రచురించబడింది, అవి "హిందూ, హిందీ మిలాప్ మరియు మన తెలంగాణ" నవంబర్ 22, 2024 నాటివి, ఈ చట్టం యొక్క సెక్షన్ 20 ఎలోని సబ్ సెక్షన్ (4) కింద; మరియు, నిర్మల్ జిల్లాలోని రవీంద్రాపూర్ మరియు బసార్ గ్రామాలకు, ఎటువంటి అభ్యంతరాలు రాలేదు మరియు అదే విధంగా సమర్థవంతమైన అధికారం పరిగణనలోకి తీసుకుంది; మరియు చెప్పిన చట్టం యొక్క 20E యొక్క 20E యొక్క ఉప-సెక్షన్ (1) ను అనుసరించి, సమర్థ అధికారం తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది; అందువల్ల, సమర్థ అధికారం యొక్క నివేదికను స్వీకరించిన తరువాత మరియు ఈ చట్టం యొక్క సెక్షన్ 20E యొక్క ఉప-విభాగం (1) ద్వారా అందించబడిన అధికారాన్ని అమలు చేసిన తరువాత, భూభాగాలకు సంబంధించినది, మరియు ఎక్కువ మందిని ప్రకటించాలి; ఈ చట్టం యొక్క సెక్షన్ 20 ఇలోని ఉప-సెక్షన్ (2) ను అనుసరిస్తూ, అధికారిక గెజిట్‌లో ఈ నోటిఫికేషన్‌ను ప్రచురించినందుకు ఇక్కడ కేంద్ర ప్రభుత్వం, ఇక్కడ జతచేయబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న భూమి కేంద్ర ప్రభుత్వంలో ఖచ్చితంగా అన్ని విరుచుకుపడకుండా ఉంటుంది:

**షెడ్యూల్**

రవీంద్రపూర్ మరియు నిర్మల్ జిల్లాలోని బసార్ గ్రామాలలో ముద్ఖేడ్ మరియు ధోన్ స్టేషన్ల మధ్య రెట్టింపు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మరియు సమర్థ అధికారం ల్యాండ్ అక్విజిషన్, భైన్సా; తెలంగాణ రాష్ట్రం భూమి సముపార్జన కోసం. ప్రత్యేక రైల్వే ప్రాజెక్టులో వచ్చే నిర్మాణాలతో లేదా లేకుండా పొందాల్సిన భూమి గురించి సంక్షిప్త వివరణ.

| SI. NO | గ్రామం మరియు మాండల్ పేరు | జిల్లా పేరు | ల్యాండ్ హోల్డర్ పేరు | Sy. No | ల్యాండ్ వర్గీకరణ పట్టా / ప్రభుత్వం | సముపార్జన ప్రాంతం (Acres-GTs) | ఆస్తులు | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | బోర్ వెల్ | నిర్మాణాలు | చెట్లు |
| 1 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | లక్ష్మణ్ గౌడ్ S/o చంద్ర గౌడ్ | 36 | పైకప్పు పట్టా | 0.0275 | లేదు | లేదు | లేదు |
| 2 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | సిరామ్ సైలు S/o భుమన్న, | | పైకప్పు పట్టా | 0.0225 | లేదు | లేదు | లేదు |
| 3 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | అర్జున్ S/o సయిెగా | | పైకప్పు పట్టా | 0.0275 | లేదు | లేదు | లేదు |
| 4 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | అహ్మది బేగమ్ W/o ఐక్సియుల్ వహీద్ | | పైకప్పు పట్టా | 0.0275 | లేదు | లేదు | లేదు |
| 5 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | షేక్ నాసార్ హుస్సేన్ S/o బాబు మియా | | పైకప్పు పట్టా | 0.0275 | లేదు | లేదు | లేదు |
| 6 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | తుప్పా సయమ్మ W/o పిరాజీ | | పైకప్పు పట్టా | 0.0225 | లేదు | లేదు | లేదు |
| 7 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | సయావా W/o మల్లయ్య | | పైకప్పు పట్టా | 0.0225 | లేదు | లేదు | లేదు |
| 8 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | కె లక్ష్మాన్ ప్రసాద్ S/o మోహన్ | | పట్టా | 0.01750 | లేదు | లేదు | లేదు |
| 9 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | కత్తా సాయి రెడ్డి S/o పెద్దా మల్లయ్య | 37 | పట్టా | 0.0175 | లేదు | లేదు | లేదు |
| 10 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | రాజన్నా S/o షాంకర్ రావు | | పట్టా | 0.0350 | లేదు | లేదు | లేదు |
| 11 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | సంతోష్ భీష్మే S/o షాంకర్ | | పట్టా | 236చదరపు గజాలు | లేదు | టిన్ షెడ్ | లేదు |
| 12 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | | 40 | పట్టా | 24 చదరపు గజాలు | లేదు | | లేదు |
| 13 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | కౌటేకర్ సథెమ్మా w/o మారుతి | | పట్టా | 109 చదరపు గజాలు | లేదు | ఓపెన్ ప్లాట్ | లేదు |
| 14 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | | | పట్టా | 25 చదరపు గజాలు | లేదు | | లేదు |
| 15 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | జినాథ్ ఖనామ్ w/o అబ్దుల్ అనీస్ | | పట్టా | 110 చదరపు గజాలు | లేదు | ఓపెన్ ప్లాట్ | లేదు |
| 16 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | లక్ష్మణ్ గౌడ్ ఎస్/ఓ చంద్ర గౌడ్ | | పట్టా | 10 చదరపు గజాలు | లేదు | ఓపెన్ ప్లాట్ | లేదు |
| 17 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | లక్ష్మణ్ గౌడ్ ఎస్/ఓ చంద్ర గౌడ్ | 40 | పట్టా | 88 చదరపు గజాలు | లేదు | ఓపెన్ ప్లాట్ | లేదు |
| 18 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | జినాథ్ ఖనామ్ w/o అబ్దుల్ అనీస్ | | పట్టా | 30 చదరపు గజాలు | లేదు | ఓపెన్ ప్లాట్ | లేదు |
| 19 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | పిపుల్ రాజేష్ S/o బాపు రావు | | పట్టా | 98 చదరపు గజాలు | లేదు | ఓపెన్ ప్లాట్ | లేదు |
| 20 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | సంతోష్ బిష్మే S/o షాంకర్ | | పట్టా | 73 చదరపు గజాలు | లేదు | ఓపెన్ ప్లాట్ | లేదు |
| 21 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | | | పట్టా | 88 చదరపు గజాలు | లేదు | ఓపెన్ ప్లాట్ | లేదు |
| 22 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | మొహమ్మద్ లయాక్ S/o మొహమ్మద్ అజీజ్ | 46 | పట్టా | 0.12 | లేదు | లేదు | లేదు |
| 23 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | సాండోల్లా నాగరావో S/o ఒడ్డెన్నా | 47 | పట్టా | 0.02 | లేదు | లేదు | లేదు |
| 24 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | సాండోల్లా సావిత్రి W/o విజయ్ | | పట్టా | 0.02 | లేదు | లేదు | లేదు |
| 25 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | సాండోల్లా పురుషోథం S/o నాద్పి ఒడ్డెన్నా | | పట్టా | 0.02 | లేదు | లేదు | లేదు |
| 26 | రావింద్రాపూర్ గ్రామం బసార్ మాండల్ | నిర్మల్ | సాండోల్లా లక్ష్మి w/o నాద్పి ఆడ్డెన్నా | | పట్టా | 0.02 | లేదు | లేదు | లేదు |
| 27 | బసర్ గ్రామం మరియు మండల్ | నిర్మల్ | గొల్లా బాగన్న S/o మల్లయ్య | 484 | పట్టా | 0.15 | లేదు | లేదు | లేదు |
| 28 | బసర్ గ్రామం మరియు మండల్ | నిర్మల్ | బెలూర్ లక్ష్మాన్ S/o రాములు | 545 | పట్టా | 0.01 | లేదు | లేదు | లేదు |

ఫైల్ నెం. W.Con.182/ SRP-06 / MUE-DHNE /23-24/247/20E/190625
అమిత్ అగర్వాల్
చీఫ్ ఇంజనీర్ / కాన్ / ప్లానింగ్ అండ్ సర్వే, సౌత్ సెంట్రల్ రైల్వే, సెకండరాబాద్
A0968


# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

**మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క**

**ములుగు,జూన్27(సమయజ్యోతి):**

ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷–టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia S.C రైల్వే యొక్క టెండర్ నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్‌లో చూడవచ్చు: www.scr.indianrailways.gov.in

**ప్రొఫార్మా 10-1 పబ్లిక్ నోటిఫికేషన్** PUB/0773

అండర్ ప్రసిద్ధ విభాగం: విభాగం: సికింద్రాబాద్ డివిజన్: కాజిపెట్ - బాల్‌హర్షా విభాగం మధ్య విద్యుదీకరణతో కొత్త బిజి థర్డ్ లైన్ నిర్మాణం- బిజి థర్డ్ లైన్ యొక్క ఎనర్జెషన్ ఆఫ్ బిజి థర్డ్ లైన్ మరియు పబ్లిక్ కార్యాబాడ్ డివిజన్ డివిజన్ డివిజన్ డివిజన్ డివిజన్, అండర్ ప్రసిద్ధ విభాగం: సెకిందరాబాద్ డివిజన్: కొత్త బిజి థర్డ్ లైన్ నిర్మాణం- కాజిపెట్ -బాల్‌హర్షా విభాగం - కొత్త ఓహెచ్ఇ యొక్క శక్తితో నోటీసు ఇవ్వబడింది. బెల్లంపల్లి (BPA) మందమర్రి (MMZ) స్టేషన్ల మధ్య విద్యుదీకరణతో కూడిన కొత్త BG థర్డ్ లైన్ నుండి OHE లొకేషన్ నెం: 243/03 (కి.మీ./చ.: 243/85.30మీ) నుండి బెల్లంపల్లి మరియు మందమర్రి స్టేషన్ల 250 /53 (కి.మీ./చ.: 250/940.60మీ) వరకు, దక్షిణ మధ్య రైల్వే యొక్క ప్రయాణీకుల ప్రజా రవాణా మరియు సరుకు రవాణా సేవల నిర్వహణ కోసం 25000 వోల్ట్, 50 Hz., ac ఓవర్ హెడ్ ట్రాక్షన్ వైర్లు 30.07.2025న లేదా ఆ తర్వాత శక్తివంతం చేయబడతాయి. అదే తేదీ నుండి మరియు ఆ తేదీ నుండి ఓవర్ హెడ్ ట్రాక్షన్ లైన్ ఎల్లప్పుడూ లైవ్‌గా పరిగణించబడుతుంది మరియు అనధికారిక వ్యక్తి ఎవరూ ఆ ఓవర్ హెడ్ లైన్ వద్దకు రాకూడదు లేదా సమీపంలో పని చేయకూడదు.

**ప్రొఫార్మా 10 (ACTM పారా 21020, వో II, పార్ట్ I. దిద్దుబాటు స్లిప్ నెం .32, తేదీ 09.10 020) AC 25KV ట్రాక్షన్ పరిచయం "రహదారి వినియోగదారులకు హెచ్చరిక"**

దిగువ విభాగంలో 25 కెవి ఎసి ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ప్రవేశపెట్టడానికి సంబంధించి ప్రజల సమాచారం కోసం ఇది తెలియజేయబడుతుంది: విభాగం: సెకండరాబాద్ డివిజన్: కాజిపెట్ -బల్‌హర్షా విభాగం మధ్య కొత్త బిజి థర్డ్ లైన్ నిర్మాణం -బిజి థర్డ్ లైన్ యొక్క కొత్త OHE యొక్క శక్తిని, బెల్లాంపల్లి మరియు మాండమారి స్టేషన్ల మధ్య సౌత్ సెంట్రల్ రైల్వే స్టేషన్ల మధ్య ప్రయాణీకుల క్యారేజ్ కోసం -రెగ్బెల్లాంపల్లి (బిపిఎ) మాండమారి (ఎంఎంజెడ్) స్టేషన్ల మధ్య ఓహే స్థానం నెం: 243/03 (కెఎమ్. రహదారి స్థాయికి పైన 4.78 మీటర్ల ఎత్తులో అన్ని స్థాయి క్రాసింగ్‌ల వద్ద నిర్మించబడింది, అధిక ఎత్తు లోడ్లు కాంటాక్ట్ లేదా లైవ్ ట్రాక్షన్ వైర్‌కు ప్రమాదకరమైన సామీప్యతకు రాకుండా నిరోధించే వీక్షణతో. వాహనాలను లోడ్ చేయడం కోసం పైన పేర్కొన్న ఎత్తును గమనించడానికి మరియు రహదారి వాహనాల్లో తీసుకువెళ్ళే లోడ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎత్తు గేజ్‌లను ఉల్లంఘించవని చూడటానికి ప్రజలకు తెలియజేయబడుతుంది.

అధిక ఎత్తు యొక్క లోడ్ యొక్క ప్రమాదాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: -
i) ఎత్తు గేజ్ మరియు పర్యవసానంగా రహదారికి అడ్డంకి అలాగే రైల్వే లైన్.
II) ఆర్ద్ర వాహనాన్ని తీసుకువెళ్ళే పదార్థాలు లేదా పరికరాలకు ప్రమాదం.
iii) కండక్టర్లతో పరిచయం లేదా ప్రమాదకరమైన సామీప్యత కారణంగా అగ్ని ప్రమాదం మరియు జీవిత ప్రమాదం.

DY. చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, సెకండబాద్
A0957

# 29న అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయాలి

## తెలంగాణ పసుపు రైతుల సంఘం పిలుపు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్**

రెండు శతాబ్దాలుగా తెలంగాణ పసుపు రైతుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యమించి, నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ కృషితో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సాధించుకున్న పసుపు బోర్డు కల నెరవేరిన వేళ, నిజామాబాద్ కేంద్రంగా కార్యాలయాన్ని కేంద్ర హెూం మంత్రి శాఖ మంత్రులు అమిత్ షా స్వయంగా విచ్చేసి ప్రారంభిస్తున్న చారిత్రాత్మక రోజున పసుపు రైతులు సంబరాలు జరుపుకోవాల్సిన తరుణమని ఆర్మూర్ లోని రైతు సేవా కేంద్రంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పసుపు బోర్డు సాధన ఉద్యమ ప్రతినిధి పాటూరి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. 29న నిజామాబాద్ పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్లో పసుపు రైతుల సమ్మేళనం గొప్పగా జరుపుకోవాలని, ఆర్మూర్ సబ్ డివిజన్ లోని 250 పసుపు పండించే రైతు సంఘాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి సీనియర్ ఎస్ రుక్మాజి పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం కాంగ్రెస్ నాయకులు

**సమయజ్యోతి న్యూస్ జూన్ 27 బజార్ హత్నూర్ బోథ్**

సోనాల మండల కేంద్రంలో సోనాల మండల కాంగ్రెస్ నాయకులు సమావేశమై రానున్న స్థానిక ఎలక్షన్ ల గూర్చి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విచారి విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ నాయకులతో మాట్లాడుతూ రారున్న ఎలక్షన్ ల గెలుపే లక్ష్యంగా అందరూ సమిష్టిగా పనిచేయాలని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రైతు భరోసా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం 9,000 కోట్లు రైతు భరోసా రైతులకు అందించామనిఅదేవిధంగా గత పది ఏళ్లలో ఇల్లు రాకుండా ఎంతోమంది మోసపోయారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత వేల సంఖ్యల్లో నేడు ఇందిరమ్మ ఇళ్ళను ప్రజలకు అందిస్తున్నామని రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కింద ఆర్థిక సహాయం అందిస్తామని ఈ పథకాలన్నీ గడపగడపకు కాంగ్రెస్ నాయకులు చేరవేర్చాలని ఆయన తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల పోతన్న , సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల ,సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ , పి ఏ సి ఎస్



డైరెక్టర్ పోశెట్టి, ఏఎంసీ డైరెక్టర్ ఇస్రు పటేల్ ,కసిరె పోతన్న నాయకులు రామయ్ రాము,ముండే శ్రీధర్, హరి సింగ్ , చెట్ల పెల్లి సుదీర్ , తుల అజయ్ , సత్యనారాయణ, అంకుష్ , మహేందర్, తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కలిగించాలి

## - జిల్లా ఉప వైద్యాధికారి రమేష్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కలిగించాలని ఆర్మూర్ డివిజన్ కేంద్రంలో జరిగిన కోఆర్డినేషన్ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లతో జిల్లా ఉప వైద్యాధికారి రమేష్ పేర్కొన్నారు. మురికి నీరు నిల్వకుండా నియంత్రించాలని, మురికి కాలువల్లోను గుంతల్లోనూ నీటి నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, మురికి నీటి నిల్వతో దోమల వ్యాప్తి పెరిగి మలేరియా డెంగు వ్యాధులు ప్రబలుతాయని, నీటి క్లోరినేషన్చేపట్టాలని, ప్రజలు స్వచ్ఛమైన నీరు సేవించాలని, పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వివరించారు. కార్యక్రమంలో బాల్కొండ తాసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి కిసాన్ నగర్ పిహెచ్సి డా.స్రవంతి, ఎంపీఓ, గంగ మోహన్, మిషన్ భగీరథ ఏఈ, హెచ్ఈఓ వేణుగోపాల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, పంచాయత్ కార్యదర్శి లో ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.




# కే ఆర్ కె కాలనీ లో డ్రై డే

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

కే ఆర్ కె కాలనిలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇంటిలో ఉన్న ఖాళీ డబ్బాలలలో నీరు నిల్వ ఉంటే పారాపోఇంచడం టైర్ లలో నిల్వవున్న నీటిని పారాపోఇంచడం జరిగింది అలాగే ఆర్ ఎఫ్ ఎస్ సర్వే కూడా నిర్వహించడమైనది, ఇట్టి కార్యక్రమం లో అ%శీ%కోలి ఆరోగ్య పరియవేక్షకులు బొమ్మెత సుభాష్, ఆడే సురేష్, ఆరోగ్య సహాయకులు నల్ల ఈశ్వర్ రెడ్డి, శకుంతల, ఆశా కార్యకర్త పార్వతి కాలానివాసులు పాల్గొన్నారు.



# కుంటాల జలపాతం కు జాల కళ

**సమయజ్యోతి న్యూస్ జూన్ 27 బజార్ హత్నూర్**

నేర డిగొండ మండలం లోని కుంటాల జలపాతం గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువ ప్రాంతాల్లో వరదలో నీరు రావడంతో రాష్ట్రం లో ఎత్తైన జలపాతం కు జల కళ సంతరించుకుంది ఇక నుండి పర్యాటకులు జలపాతం అందాలను వీక్షించడానికి తరలివస్తారు



# సీనియర్ జర్నలిస్ట్ ఆడెపు మహేందర్ మృతికి సంతాపం

**సమయజ్యోతి ప్రతినిధి హనంకొండ**



హన్స్ ఇండియా ఇంగ్లీష్ పత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గురువారం రాత్రి గుండె పోటుతో మృతిచెందటం బాధాకరం అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి తెలిపారు. మొన్నటికి మొన్న ఈనాడు వరంగల్ బ్యూరో చీఫ్ దత్తురెడ్డి అకాలమరణం మరువకముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (గురువారం రాత్రి గుండె పోటుతో మృతి చెందటం తోటి జర్నలిస్టులను శోకసంద్రంలో ముంచిందని, ఆడెపు మహేందర్ మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటిస్తున్నదని వారు తెలిపారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న ఆడెపు మహేందర్ హన్స్ ఇండియా దిన పత్రికలో గత పది హేను సంవత్సరాలు గా ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ గా కొనసాగుతూ తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారని, హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్ గా పని చేశారని సతీష్ రెడ్డి గుర్తు చేశారు. మహేందర్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు

# ప్రహరీ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

వేల్పూర్ మండల కేంద్రంలో మైనార్టీ వర్గానికి కబ్రస్తాన్ పహారి గోడ నిర్మాణానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి 5 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయించారు. నిధులు మంజూరు చేయడం పట్ల మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు అక్లూరు మజీద్ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనతోపాటు సీఎం రేవంత్ రెడ్డికి, అంజిమాన్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.




సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ప్రజల ఎజెండాను విస్మరిస్తున్న పాలకులు !

ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశుద్దితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్పు కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గు చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్ట కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్లో అకాలీదళ్ను దెబ్బతీసింది. బిహార్లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ను దెబ్బతీసారు. ఈ క్రమంలో ప్రజలకు మేలు చేసే విధంగా పాలనా తీరు మారాల్సి ఉంది. ప్రంతీయ పార్టీలకయినా, కాంగ్రెస్, బిజెపిలకయినా ఇదే వర్తిస్తుంది. ఇది గమనించని రోజు ఏ పార్టీ అయినా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

# బహుముఖ ప్రజ్ఞా శాలి పి వి నరసింహా రావు



ప్రముఖరాజనీతిజ్ఞుడు, బహు భాషా కోవిదుడు, దక్షిణాది రాష్ట్రాల నుండి ఎన్నికైన తొలి భారత ప్రధాని, గొప్ప సంస్కరణ అభిలాషి కీ.శే. పి.వి.నరసింహారావు. గొప్ప పండితుడు. వేయిపడగల్ని హిందీలోకి అనువదించిన ఘనులుభారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన మొదటి దక్షిణాత్యుడు, ఒకేఒక్క తెలుగువాడు, పాములపర్తి వెంకట నరసింహారావు 1921, జూన్ 28న జన్మించాడు. పి.వి.నరసింహారావు, పీవీ గా ప్రసిద్ధుడైన ఆయన బహుభాషావేత్త, రచయిత. అపర చాణక్యుడిగా పేరుపొందిన వాడు. భారత ఆర్ధిక వ్యవస్థ లో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకున్న వ్యక్తి. 1957లో శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పివి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని సైతం చేపట్టాడు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం అతని ఘనకార్యం.వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్నాబాయి, సీతారామారావు దంపతులకు పీవీ జన్మించారు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలుపెట్టారు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మ లు ఆయనను దత్తత తీసుకోవడంతో అప్పటినుండీ పాములపర్తి వెంకట నరసింహారావు అయ్యారు. 1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ వందేమాతరం గేయాన్ని పాడారు. దీంతో తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆయనను బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగపూరు విశ్వవిద్యాలయంలో చేరి నాగపూరులో ఆ మిత్రుడు ఇంట్లోనే ఉంటూ 1940 నుండి 1944 వరకు ఎల్లెల్బీ చదివారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు ల అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమంలోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నారు. బూర్గుల శిష్యుడిగా కాంగ్రెసు పార్టీలో చేరి అప్పటి యువ కాంగ్రెసు నాయకులు మర్రి చెన్నారెడ్డి, శంకరరావు చవాన్, వీరేంద్ర పాటిల్ లతో కలిసి పనిచేసారు. 1951 లో అఖిల భారత కాంగ్రెసు కమిటీ లో సభ్యుడిగా స్థానం పొందారు.రాష్ట్ర రాజకీయాల్లో పీవీ1957 లో మంథని నియోజక వర్గం నుండి శాసనసభకు ఎన్నికవడం ద్వారా పీవీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి పదవీ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఇదే నియోజకవర్గం నుండి వరుసగా నాలుగు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. 1962 లో మొదటిసారి మంత్రి అయ్యారు. 1962 నుండి 1964 వరకు న్యాయ, సమాచార శాఖ మంత్రి గాను, 1964 నుండి 67 వరకు న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, 1967 లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, 1968-71 కాలంలో న్యాయ, సమాచార శాఖ మంత్రి పదవులు నిర్వహించారు.కులప్రాబల్యం, పార్టీ అంతర్గత వర్గాల ప్రాబల్యం అధికంగా ఉండే ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో పీవీది ఒక ప్రత్యేక స్థానం. హంగూ ఆర్భాటాలు లేకుండా ఒదిగి ఉండే లక్షణం ఆయనది. తనకంటూ ఒక వర్గం లేదు. బ్రాహ్మణుడైన ఆయనకు కులపరంగా బలమైన రాజకీయ స్థానం లేనట్లే. పార్టీలో అత్యున్నత స్థాయిలో తనను అభిమానించే వ్యక్తులు లేరు. అయినా రాష్ట్ర రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి ఎదిగారు. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న ఉద్దండులెందరో ఉండగా ఆ పదవి ఆయన్ను వరించింది. అప్పటి రాజకీయ పరిస్థితి అటువంటిది. 1969 నాటి ప్రత్యేక తెలంగాణా ఉద్యమం అప్పుడే చల్లారింది. ముఖ్యమంత్రిని మార్చడమనేది కాంగ్రెసు పార్టీ ముందున్న తక్షణ సమస్య. తెలంగాణా ప్రజల, ఉద్యమనేతల సెంటిమెంట్లను దృష్టిలో ఉంచుకుని తెలంగాణా ప్రాంత నేతను ముఖ్యమంత్రిగా ఎంపిక చెయ్యడమనేది అనివార్యమయింది. తెలంగాణా ప్రాంతం నుండి ముఖ్యమంత్రి పదవి ఆశించే వారు తక్కువేమీ లేరు. వివాదాల జోలికి పోని ఆయన వ్యక్తిత్వం, పార్టీలోని ఏ గ్రూపుకూ చెందని ఆయన రాజకీయ నేపథ్యం ఆయనకు 1971 సెప్టెంబర్ 30 న ముఖ్యమంత్రి పదవిని సాధించిపెట్టాయి.ముఖ్యమంత్రిగాముఖ్యమంత్రిగా పీవీ రికార్డు ఘనమైనదేమీ కాదు. పీఠం ఎక్కీ ఎక్కగానే పార్టీలో అసమ్మతి తలెత్తింది. ఈ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ, హైదరాబాదుల మధ్య తిరగడంతోటే సరిపోయేది. రాష్ట్ర ప్రధానకార్యదర్శి ముఖ్యమంత్రితో మాట్లాడాలంటే, హైదరాబాదు లో కంటే, ఢిల్లీలోనే ఎక్కువ వీలు కుదిరేదని ఒక రాజకీయ పరిశీలకుడు వ్యాఖ్యానించాడు. ఆ సమయంలోనే ముల్కీ నిబంధనలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ఆందోళన చెందిన కోస్తా, రాయలసీమ నాయకులు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోరుతూ జై ఆంధ్ర ఉద్యమం చేపట్టారు. పీవీని తెలంగాణా నాయకుల పక్షపాతిగా ఆంధ్ర, రాయలసీమ నాయకులు ఆరోపించారు. ఉద్యమంలో భాగంగా ఆ ప్రాంత మంత్రులలో చాలామంది రాజీనామా చేసారు. రాజీనామా చేసిన మంత్రుల స్థానంలో 1973 జనవరి 8 న కొత్త మంత్రులను తీసుకుని పీవీ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేసారు. అయితే పార్టీ అధిష్టానం ఆలోచన పూర్తిగా భిన్నంగా ఉంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగిన మరునాడే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి, శాసనసభను సుప్తచేతనావస్థలో ఉంచి, రాష్ట్రపతి పాలనను విధించింది. ఆ విధంగా పీవీ ముఖ్యమంత్రిత్వం ముగిసింది. శాసనసభ సభ్యుడిగా 1977 వరకు ఆయన కొనసాగినా రాష్ట్ర రాజకీయాల్లో పూర్తిగా పక్కన పెట్టబడ్డాడు. 1972లో పీవీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాసనసభ ఎన్నికలలో 70% వెనుకబడిన వారికిచ్చి చరిత్ర సృష్టించారుతాను ముఖ్యమంత్రిగా ఉండగా భూసంస్కరణలను అమలుపరచేందుకు చర్యలు తీసుకున్నారు పట్టణ భూ గరిష్ట పరిమితి చట్టం తెచ్చింది కూడా పీవీయే. నిజానికి భూసంస్కరణల విషయంలో పీవీకి సమకాలీన రాజకీయ నాయకులతో ఉన్న విభేధాల కారణంగానే ఆయన ముఖ్యమంత్రి పదవిని కోల్పోవలసివచ్చిందని కొందరి వాదన

సమయజ్యోతి ప్రత్యేకం
తెలుగు దినపత్రిక

.తరువాత పీవీ రాజకీయ కార్యస్థలం ఢిల్లీకి మారింది. కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితుడయ్యాడు.లోక్సభ సభ్యత్వం, కేంద్ర మంత్రిత్వంమొదటిసారిగా లోక్సభకు హనుమకొండ స్థానం నుండి ఎన్నికయ్యాడు. రెండోసారి మళ్ళీ హనుమకొండ నుండే లోక్సభకు ఎన్నికయ్యాడు. మూడోసారి ఎనిమిదో లోక్సభకు మహారాష్ట్ర లోని రాంటెక్ నుండి ఎన్నికయ్యాడు. మళ్ళీ రాంటెక్ నుండే తొమ్మిదో లోక్సభకు ఎన్నికయ్యాడు. నంద్యాల లోక్సభ నియోజకవర్గానికి 1991 లో జరిగిన ఉప ఎన్నికలో ఎన్నికై పదో లోక్సభలో అడుగుపెట్టాడు. 1980 – 1989 మధ్య కాలంలో కేంద్రంలో హోంశాఖ, విదేశవ్యవహారాల శాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ లను వివిధ సమయాల్లో నిర్వహించాడు.ప్రధానమంత్రిగా పీవీప్రధానమంత్రి పదవి అనుకోకుండా వరించింది. 1991 సార్వత్రిక ఎన్నికలలో పోటీ చెయ్యకుండా, దాదాపుగా రాజకీయ సన్యాసం తీసుకున్నాడు. ఆ సమయంలో రాజీవ్ గాంధీ హత్య కారణంగా కాంగ్రెసు పార్టీకి నాయకుడు లేకుండా పోయాడు. ఆ సమయంలో తనకంటూ ప్రత్యేక గ్రూపు లేని పీవీ అందరికీ ఆమోదయోగ్యుడుగా కనపడ్డాడు. దాదాపుగా వానప్రస్థం నుండి తిరిగివచ్చి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. ఆంధ్ర ప్రదేశ్ లోని నంద్యాల లోక్సభ నియోజకవర్గం నుండి గంగుల ప్రతాపరెడ్డిచే రాజీనామా చేయించి, అక్కడి ఉప ఎన్నికలో గెలిచి, పీవీ లోక్సభలో అడుగుపెట్టాడు. అయితే ప్రభుత్వానికి, కాంగ్రెసు పార్టీకి అది చాలా క్లిష్టసమయం. ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ లేని పరిస్థితి. సహజ సిద్ధంగా ఉన్న తెలివితేటలు, కేంద్రంలో వివిధ మంత్రిత్వ శాఖల్లో ఆయనకు ఉన్న అపార అనుభవం ఆయనకు ఈ క్లిష్టసమయంలో తోడ్పడ్డాయి. ఐదు సంవత్సరాల పరిపాలనా కాలాన్ని పూర్తి చేసుకున్న ప్రధానమంత్రుల్లో నెహ్రూ, గాంధీ కుటుంబంబాల బయటి మొదటి వ్యక్తి, పీవీయే. మైనారిటీ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తూ కూడా, ఇది సాధించడం ఆయన రాజనీతికి, చాకచక్యానికి నిదర్శనం. అందుకే ఆయన్ని అపర చాణక్యుడు అని అన్నారు. అందుకు ఆయన అనుసరించిన కొన్ని విధానాలు వివాదాస్పదం అయ్యాయి కూడా.పీవీ విజయాలుపీవీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో భారత రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవథలలో ఎన్నో గొప్ప మలుపులు, పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఎన్నో అవినీతి ఆరోపణలు ప్రభుత్వాన్నీ, పీవీని చుట్టుముట్టాయి. దివాలా తీసే స్థాయికి చేరుకున్న ఆర్థికవ్యవస్థకు పునరుజ్జీవం కల్పించేందుకు, సంస్కరణలకు బీజం వేసాడు. తన ఆర్థికమంత్రి, మన్మోహన్ సింగ్ కు స్వేచ్ఛనిచ్చి, సంస్కరణలకు ఊతమిచ్చాడు. ఆ సంస్కరణల పర్యవసానమే, ఆ తరువాతి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ సాధించిన అద్భుతమైన అభివృద్ధి. అందుకే పీవీని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా పేర్కొంటారు.పంజాబు తీవ్రవాదాన్ని విజయవంతంగా అణచివేసిన ఘనత పీవీ ప్రభుత్వానిదేకాశ్మీరు తివ్రవాదులు ప్రముఖులను అపహరించినపుడు వారి డిమాండ్లకు లొంగకుండా ప్రముఖులను విడిపించిన ఘనత కూడా పీవీదేఇజ్రాయిల్ తో దౌత్య సంబంధాలు, తీవ్రవాదానికి పాకిస్తాను ఇస్తున్న ప్రోత్సాహాన్ని బయటపెట్టి ప్రపంచదేశాల్లో చర్చకు పెట్టడం, ఆగ్నేయాసియా దేశాలతో సంబంధాలు పెంచుకోవడం, చైనా,ఇరానులతో సంబంధాలు పెంచుకోవడం వంటివి విదేశీ సంబంధాల్లో పీవీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాల్లో కొన్ని.1998 లో వాజపేయి ప్రభుత్వం జరిపిన అణుపరీక్షల కార్యక్రమాన్ని మొదలుపెట్టింది పీవీ ప్రభుత్వమే.ఈ విషయాన్ని స్వయంగా వాజపేయే ప్రకటించాడు .వీరు 23 డిసెంబర్ 2024 న మరణించారు తెలంగాణ కు చెందిన వీరు మన ముందు లేకున్నా వారి సంస్కరణలు జీవితాంతం ఉంటాయి

కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

9848445134

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం తగదు

## లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు అందించిన మంత్రి వాకిటి శ్రీహరి

**మహబూబ్నగర్,జూన్27(సమయజ్యోతి):**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఏ మాత్రం జాప్యం చేయొద్దని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా మక్తల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన ఆయన.. లబ్దిదారులు ఎంత త్వరగా పూర్తి చేసుకుంటే అంత త్వరగా అకౌంట్లలో డబ్బులు పడతాయని చెప్పారు. బిల్లులు రావు అనే భయంతో ఉండకూడదన్నారు. లబ్దిదారులు నిర్భయంగా ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. తన ఇళ్లు, ఆస్తులు అమ్మి అయినా సరే లబ్దిదారులకు డబ్బులు చెల్లిస్తానని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రులు జూరాలపై ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. జూరాలకు 2009లో 12 లక్షల క్యూసెక్కుల నీరు వదిలిన ఎవరికి నష్టం జరగలేదు. ఏ గ్రామం కూడా మునగలేదు. 2014-15లో రోప్ లు తెగిన ఎవరు మాట్లాడలేదు. ప్రస్తుతం 8 రోఫ్ లు తెగినవి 4 గేట్లు మరమ్మతులు చేశాం. ముందస్తు వరద కారణంగా ఇంకా మరో 4 మరమ్మతులకు ఆటంకం కలిగింది. జూరాల డ్యాం కట్టింది కాంగ్రెస్ పార్టీ. డ్యాంకు వెళ్ళే రోడ్డు కూడా వేసింది కాంగ్రెస్ పార్టీనే. 2017 లో 51 రోఫ్ లు మార్చినారు అప్పుడే ఏమి ప్రమాదం జరగలేదు. ఈ రోఫ్ లు మరమ్మతులు చేసుకోవడం నిరంతర పక్రియ. కాంగ్రెస్ పార్టీ హాయంలోనే అన్ని ప్రాజెక్టులు నిర్మించాం. కాంగ్రెస్ పార్టీ హాయంలో నిర్మించిన ప్రాజెక్టులు 400 సంవత్సరాలు అయినా కూడా ఇంకా భద్రతగానే ఉన్నాయి. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కుంగిపోయినా కూడా ఎవరు పట్టించుకోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లరు కుంగిపోయినా డ్యాంకు ఏమి కాలేదని కేసీఆర్ కేటీఆర్ అంటున్నారు 10 సంవత్సరాల నుంచి సంగబండ డ్యాంకి గేట్లకు గ్రీసు కూడా పెట్టలేదు. సంగంబండ 18 ఎండ్లనుంచి వెనక పడింది. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో అడ్డుగా ఉన్న బండను పగులగొట్టి పునరావాస బాధితులకు నష్టపరిహారం డబ్బులు ఇప్పించాం. నేను గెలిచిన 18 నెలలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం అని మంత్రి వాకిటి వ్యాఖ్యానించారు.

## జిల్లా ఆరోగ్య వ్యవస్థపై సమీక్ష

### నిర్వహించిన రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూన్ 26.**

జిల్లా పర్యటనలో భాగంగా నిర్మల్‌కు శుక్రవారం విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ డా. ఆయేషా మస్రత్ ఖానం కు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ లు కలెక్టర్ ఛాంబర్ లో పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య వ్యవస్థ, నూతనంగా ప్రారంభించిన ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, అలాగే భవిష్యత్‌లో చేపట్టవలసిన అంశాలపై సమగ్రంగా చర్చించారు.



## అభివృద్ధి లక్ష్యంతో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించాలి

### పార్లమెంటు కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి

**సమయజ్యోతి ముస్తాబాద్**

అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచి, తెలంగాణ రాష్ట్ర ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పార్లమెంటు కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కొల్లగొట్టి లక్షల కోట్లు సొమ్ము చేసుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, దివాలా తీయించిన అక్రమార్కులు సత్యహరిచంద్రల వలె ప్రజల్లో నీతి సూత్రాలు వల్లించడం, దయ్యాలు వేదమంత్రాలు జపించినట్లుగా ఉందని అభివర్ణించారు. అధికారం కోసము ఎన్నో దుర్మార్గాలు చేసిన వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, అయినా కేసీఆర్ కేటీఆర్ కవిత, అ పార్టీ నాయకులకు సద్బుద్ధి రావడంలేదని, ప్రజాస్వామ్యబద్ధంగా




పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వక్రబుద్ధితో బురదల్లే ప్రయత్నం ఆపడం లేదని, దీన్ని ప్రజలు గుర్తించారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులకు కూడా ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, అంజిరెడ్డి, స్థానిక నాయకులతో పాటు కాంగ్రెస్ శ్రేణులు చిట్నేని ఆంజనేయరావు, కలకొండ కిషన్ రావు పాల్గొన్నారు.

## పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

26 జనవరి 2026 గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని పద్మ అవార్డుల కోసము వివిధ రంగాలలో నిష్ణాతులైన యువతీ యువకులకు నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుగా శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన మరియు క్రీడలశాఖ అధికారి ఎ.రాందాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డులు కళలు, విద్య, సాహిత్యం, మెడిసిన్, క్రీడలు, సామజిక సేవ, సైన్స్ మరియు సాంకేతిక రంగాలు, ప్రజా వ్యవహారాలు, పౌరసేవలు, వ్యాపార మరియు పరిశ్రమలు మొదలైన విభాగాలలో అత్యున్నతమైన సేవలు అందించినవారికి అవార్డులు అందజేస్తారు. అర్హతగల అభ్యర్థులు వారికి సంబందించిన నామినేషన్ లను /మరియు సిఫారసులను 31 జులై 2025 వరకు ఆన్ లైన్ రాష్ట్రీయ్ పురస్కార్ పోర్టల్ : %ష్ట్రజూం://ఘుఋతీం.స్త్రశీజ.ఱఅ%. ద్వారా దరఖాస్తు చేయాలి. నామినేషన్ ప్రాసెస్ కు సంబందించిన అన్నివివరాలు పైన తెలిపిన పోర్టల్ లో సందర్శించాలి. ఈ పద్మ అవార్డులు-2026 కోసం ఆన్‌లైన్ నామినేషన్లు/సిఫార్సులను రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో పంపడానికి క్రింది లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ రూపొందించబడ్డాయి:

%వాశీస్త్రఱఅ ×ణ్ర్ఘుం౦షశీతీస

ూ2311299084 ూబ683చ157

## బిజెపి మండల కార్యవర్గం ఏర్పాటు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆదేశం మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల బిజెపి నూతన కార్యవర్గం ఏర్పాటులో భాగంగా ఉపాధ్యక్షులుగా కాసోడి రమేశ్, గుండవేణి తిరుపతి, చికోటి మహేశ్, బెదుర ప్రశాంత్, ప్రధాన కార్యదర్శులుగా ఎదునూరి గోపికృష్ణ, బుచ్చెల్లి మహేశ్వరి, కార్యదర్శులుగా నర్ర ప్రశాంత్, సర్దాని నందం, నాంపల్లి కనుకయ్య, మీస స్వామి, కోశాధికారిగా జిల్లెల్ల మల్లేశం ఏపగ్రీవంగా ఎంపికైనట్లుగా శుక్రవారం మండల బిజెపి అధ్యక్షులు సొల్లా క్రాంతికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.


## ఉత్తమ ఫలితాల సాధన కోసం ఇప్పటినుండే మెరుగైన విద్యా బోధన

### -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా చూడాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్**

పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ బడులు, కాలేజీలు, గురుకులాల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే మెరుగైన బోధన అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సాయంత్రం కలెక్టర్ విద్యా శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష జరిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీల నిర్వహణ తీరుతెన్నులు, గత సంవత్సరం సాధించిన ఫలితాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సమీపించిన సమయంలో హడావుడి పడకుండా ఇప్పటి నుండే ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తే, అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులతో, కాంప్లెక్స్ హెచ్.ఎం లతో క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ ప్రభుత్వ బడులలో కార్పొరేట్ కు దీటుగా విద్యా బోధన జరిగేలా చూడాలని జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ను ఆదేశించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని, వారిని సంప్రదించి కాలేజీలలో ప్రవేశాలు పొందేలా చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. ఆర్థిక పరిస్థితి, ఇతరాత్ర కారణాల వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా చూడాలని అన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని తెలిపారు నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించబడిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని,



అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో పూర్తి స్థాయిలో అడ్మిషన్లు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఐఈఓ రవికుమార్, డీఈఓ అశోక్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు స్రవంతి, రజనీ, నాగోరావు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రాంతీయ సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ను పట్టుకున్న తహసిల్దార్

### టిప్పర్, ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ కు తరలింపు

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.. నారాయణ పేట జిల్లా**

మండలంలోని హిందూపూర్ గ్రామ శివారులోని కున్సీ రైల్వే వంతెన పక్కన అక్రమంగా డంపు చేసిన ఇసుకను శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో టిప్పర్ లో ఇసుకను లోడ్ చేస్తున్నారని సమాచారంతో మండల తహసీల్దార్ శ్రీనివాస్ సిబ్బంది వెళ్లి ఒక టిప్పర్ను ఇసుకలోడు చేసే ట్రాక్టర్ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.




## ఓటార్కార్ చంద్రశేఖర్ ని పరామర్శించిన

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ జూన్ 27 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల కేంద్రానికి చెందిన వొటార్కార్ చంద్రశేఖర్ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు అరెస్ట్, 33 బైక్‌లు స్వాధీనం

### - కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ సమయజ్యోతి**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు దొంగలను అరెస్ట్ చేసి, వారి నుండి మొత్తం 33 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం శుక్రవారం తెలిపారు.

కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని పద్మనగర్‌లో టూ టౌన్ మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, రెండు మోటార్ సైకిళ్ళపై ట్రిపుల్ రైడింగ్ లో వెళ్తున్న ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, వీరు కరీంనగర్ కమీషనరేట్ మరియు సిరిసిల్ల జిల్లా పరిధిలో మొత్తం 12,27,000 రూపాయల విలువగల, 33 మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు తేలింది. ఈ దొంగతనాలకు సంబంధించి మొత్తం ఆరు పోలీస్ స్టేషన్లలో 22 కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమీషనర్ వెల్లడించారు.

పోలీస్ స్టేషన్ల వారీగా కేసుల సంఖ్య మరియు స్వాధీనం చేసుకున్న బైక్‌ల వివరాలు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్: 06 కేసులలో 11 బైక్‌లు స్వాధీనం. కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్: 08 కేసులలో 09 బైక్‌లు స్వాధీనం. కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్: 01 కేసులో 01 బైక్ స్వాధీనం. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్: 02 కేసులలో 02 బైక్‌లు స్వాధీనం. కరీంనగర్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్: 03 కేసులలో 03 బైక్‌లు స్వాధీనం. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పోలీస్ స్టేషన్: 02 కేసులలో 02 బైక్‌లు స్వాధీనం. సరైన వివరాలు లేని : 05 బైక్‌లు స్వాధీనం.

**పట్టుబడిన నిందితుల వివరాలు:**

1. పంతుల నవీన్ (24) – మహబూబ్‌నగర్ జిల్లా, వెంకిచర్ల నివాసి.
2. పెంటి బాలు (24) – కరీంనగర్ జిల్లా, గన్నేరువరం, చొక్కారావుపల్లె నివాసి. 3. పెద్ది నాగరాజు (29) – సిరిసిల్ల జిల్లా, చందుర్తి, మల్యాల నివాసి. 4. చిందం సాయి ప్రసాద్ (24) – ముత్తారం మంథని మండలం, కేశినపల్లి గ్రామ నివాసి. 5. తోట మధు (28) – కరీంనగర్ జిల్లా, గంగాధర మండలం, లింగంపల్లి గ్రామ నివాసి. 6. కుంబాల సురేష్ (35) – సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట నివాసి. ఈ అరెస్టులతో మోటార్ సైకిల్ దొంగతనాలకు అడ్డుకట్ట పడిందని, ప్రజలు తమ వాహనాల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని






పోలీస్ కమీషనర్ సూచించారు.

ఈ నిందితులను పట్టుకుని, దొంగిలించబడిన 33 బైకులు స్వాధీనం చేయడంలో కృషి చేసిన టౌన్ ఏసీపీ వెంకటస్వామి , టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి , సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోటేశ్వర్ వన్ టౌన్, జాన్ రెడ్డి త్రీ టౌన్ మరియు ఇతర సిబ్బందిని పోలీసు కమీషనర్ రివార్డు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

# అందుకే రాలేకపోయా

ఆహ్వానించిన పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక అభినందనలు

పార్లమెంట్ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తున్నా

నియోజకవర్గ అభివృద్ధి పనుల ప్రారంభానికి విచ్చేసిన మంత్రులకు ధన్యవాదాలు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ సమయజ్యోతి**

కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకున్న డబుల్ రోడ్డును రూ.77.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఫోర్ లేన్ విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమంతోపాటు హుస్నాబాద్ లో 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, 50 పడకల మాతాశిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి రావాల్సిందిగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చండీఘడ్ వెళ్లాల్సి రావడంతో ఆయా కార్యక్రమాల ప్రారంభోత్సవానికి హాజరుకాలేకపోయానని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన తనను ఆహ్వానించిన పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక అభినందలు తెలిపారు. అభివృద్ధి పనుల ప్రారంభానికి విచ్చేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహలకు ధన్యవాదాలు తెలిపారు.

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసి పనిచేస్తున్నట్లు బండి సంజయ్ పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా కొనసాగుతున్న తాను కరీంనగర్ పార్లమెంట్ ప్రజల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా క్రుషి చేస్తున్నానని, అందులో భాగంగా కేంద్రం నుండి నిధులు తీసుకొస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు సైతం రాష్ట్ర ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి తమ వంతు క్రుషి చేయాలని కోరారు.

# అల్ఫోర్డ్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**కరీంనగర్ సమయజ్యోతి**

బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రానికి ప్రతీకాని మరియు కులమతాలకు అతీతంగా జరుపుకునేటువంటి పండుగని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత మరియు విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బోనం ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడమాసంలో జరుపుకునే బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చాలా గొప్పగా వేడుకగా కుటుంబ సభ్యుల మధ్యన దేదీప్యమానంగా జరుపుకుంటారని తెలిపారు. మన రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో నెలరోజులపాటు తెలుగు ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలుపుతూ ఆషాడమాసంలోని ప్రతి ఆదివారం రోజున వివిధ రూపాలలో మహంకాళి మాతను కొలుస్తారని ఆ సాంప్రదాయాన్ని నేటికీ కొనసాగిస్తూ అమ్మలను గన్న ఆ అమ్మ యొక్క ఆశీస్సులు మనందరి మీద ఉండే విధంగా పూజలు చేస్తారని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సైతం ఈ సంప్రదాయాన్ని కొనసాగించడం అమ్మవారి యొక్క ఆశీసులనే అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయమైన బోనాల పండుగను ఘనంగా జరుపుకుని ప్రతి ఇంట సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని పూజలు చేసి అమ్మవారిని ప్రార్థించాలని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రధానంగా విద్యార్థిని ప్రదర్శించినటువంటి భవిష్యవాణి ఆలోచింపజేసింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు





మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విధులకు హాజరుకాని హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

మరుగుదొడ్లను స్టోర్ రూములుగా మార్చిన వార్డెన్

ప్రైవేటు వారితో పని చేస్తున్న కామాటి

**సమయజ్యోతి గరిడేపల్లి మండల ప్రతినిధి జూన్ 27:**

గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని బాలుర వసతి గృహంలో మన ప్రభుత్వం "అందరూ చదవాలి, అందరూ ఎదగాలి" అనే నినాదంతో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తోందని చెప్పుకుంటున్న వేళ... షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన హాస్టళ్ల దుస్థితి మాత్రం ఆ మాటలకు పూర్తిగా విరుద్ధంగా ఉంది.

అక్కడి విద్యార్థులకు కనీస వసతులు లేవు. టాయిలెట్లు ఉన్నా వాటిలో పాత సామాన్లు నింపి గదుల్లా మార్చేశారు. రూములు శుభ్రంగా లేక పిల్లలు వరండాల్లో పడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.అత్యంత విచారకరం ఏమంటే హాస్టల్‌కు కేటాయించిన వార్డెన్ సూర్యాపేట నుండి వారానికి ఒక్కసారి మాత్రమే వచ్చి పోతున్నారని విద్యార్థులే చెబుతున్నారు. వార్డెన్ అసలు గడ్డిపల్లి లో ఉండకపోవడం గమనార్హం. హాస్టల్ బాధ్యత మొత్తం వాచ్‌మన్‌పైనే ఉంది. పిల్లలు వదిలేయబడ్డట్టే జీవించాల్సిన పరిస్థితి. ఇది ప్రభుత్వ అనాసక్తతకు,విజ్ఞానానికి నిదర్శనం కాదు అంటే మరేదిది? హాస్టల్లో కామాటిగా ప్రభుత్వ ఉద్యోగ చేస్తున్న నాగమణి విధులకు హాజరు కాకుండా గత కొంతకాలంగా ప్రైవేటు వ్యక్తులతో రోజువారి కూలీ తో వెట్టి చాకిరి చేస్తున్న ఆమెపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిధులు కేటాయిస్తున్నామని చెబుతోంది. అయితే ఆ నిధులు ఎక్కడ వాడుతున్నారన్న ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు. పేపర్ల మీద వసతుల వివరాలు వ్రాసి పంపడమే తప్ప, నిజ జీవితంలో మాత్రం పిల్లలకు అందని ద్రాక్షలా మిగిలాయి. పై అధికారులు వెంటనే హాస్టల్‌ను సందర్శించి, పరిస్థితులను సమీక్షించి బాధ్యతల నుండి తప్పించుకు తిరుగుతున్న వార్డెన్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని మండల ప్రజలు కోరుకుంటున్నారు.









# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీ సీ ( క్లోజ్డ్ సర్క్యూట్) కెమెరాల ఏర్పాటు

**మెట్ పల్లి సమయజ్యోతి(జూన్27)**

మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రహరీ గోడ లేక పోవడంతో కళాశాల ప్రాంగణంలో సీ సీ ( క్లోజ్డ్ సర్క్యూట్) కెమెరాలను ఏర్పాటు చేశామని దాంతో కళాశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను తిలకించడానికి ఈ కెమెరాలు ఎంతో దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కళాశాలలో మొత్తం ఏడు సీ సీ కెమెరాలను ఏర్పాటు చేశామని వాటితో కళాశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను తిలకించడానికి వీలు కలుగుతుందన్నారు.కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది నిర్ణయాల మేరకు ఈ సీ సీ కెమెరాలను కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు.ప్రిన్సిపాల్ ఛాంబర్,కంప్యూటర్ ల్యాబ్, కళాశాల ఆవరణ,వరండాతో పాటు కళాశాల బయట, కళాశాల లోపల ఈ సీ సీ కెమెరాలను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.ఈ కళాశాల ప్రాంగణంలో ప్రహరీ గోడ లేని కారణంగా రాత్రి,పగటి సమయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి మద్యాన్ని సేవించి, ఖాళీ బాటిళ్లను అక్కడే వదిలి వేస్తున్నారని, దాంతో కళాశాల ప్రాంగణమంతా అపరిశుభ్రతకు నిలయంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాక ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తులతో పాటు పశువులు, గొర్రెలు, మేకలు వంటి జంతువులు మల, మూత్ర విసర్జన చేయడంతో కళాశాల దుర్గంధంగా తయారవుతుందని ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఇక నుంచి కళాశాల ఆవరణలోకి అపరిచితులు ఎవరూ రాకూడదని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య హితవు పలికారు.ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో- ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి ఏ. మనోజ్ కుమార్, బోధనేతర సిబ్బంది బాబు, శ్రీనివాస్, లక్ష్మీ, లింగం తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యమకారుల శాంతియుత దీక్షలకు సంఘీభావం తెలుపుదాం

రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

**వేములవాడ సమయజ్యోతి**

శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ఉద్యమకళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తేదీ 30- సోమవారం రోజున ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5: గంటల వరకు జరుగు టఫ్(%ఖఖీ%)రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల శాంతియుత దీక్షలకు 33 జిల్లాలోని కళాఉద్యమకారుల అధ్యక్షులు కన్వీనర్లు కోఆర్డినేటర్లు మండల అధ్యక్షులు కన్వీనర్లు కోఆర్డినేటర్లు మహిళా కళాకారుణీలు,అధ్యక్షురాల్లు కన్వీనర్లు కమిటీ సభ్యులు అందరూ కలిసి మీ యొక్క జిల్లాలలోని మరియు నియోజకవర్గంలోని మండల కేంద్రంలోని గ్రామస్థాయిలోని ఉద్యమకారుల శాంతియుత దీక్షల శిబిరాల వద్దకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలియజేస్తూ ఉద్యమ కళాకారులందరూ సంఘీభావం ప్రకటించాలని కోరుతున్నాము ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాఅధ్యక్షులు కనపర్తి హనుమాన్లు, బుర్రి శంకరయ్య వీర్నపల్లి మండల అధ్యక్షులు నేరెళ్ల ముత్యం గౌడ్ చందుర్తి మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మిరాజం ఉపాధ్యక్షులు పుల్కం లచ్చయ్య భూత అంజయ్య చిదుర నాగరాజు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు




# ఘనంగా డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్ పుట్టిన రోజు వేడుకలు

**కరీంనగర్ లీగల్ సమయజ్యోతి**

డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్, కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ సెక్రెటరీ, సీనియర్ న్యాయవాది కొత్త ప్రకాశ్ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణ లో కొత్త ప్రకాశ్ జన్మ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువ తో సన్మానించారు. కార్యక్రమం లో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు జిల్లా కోర్టు పిపి జూలూరి శ్రీరాములు,సీనియర్ న్యాయవాదులు సుదగొని జనార్ధన్ గౌడ్, తునికి పవన్ , కటకం శ్రవణ్, చిట్టంపల్లి కిరణ్ కుమార్, పంజాల విజయ్ భాస్కర్, జి విలాస్ రావు, కొండూరి మహేందర్ గౌడ్, గుజ్జ సతీశ్ ,డి.వి.రమణ, చంద్రపాటి కిరణ్ కుమార్ , చెప్యాల శ్రీనివాస్, కొత్త నరసింహారెడ్డి, ముని వేణు గోపాల్, గిన్నె సతీష్, తదితరులు పాల్గొని కొత్త ప్రకాశ్ కు జన్మ దిన శుభాకాక్షలు తెలిపారు.




# అంబాత్రాయ క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి ఆధ్వర్యంలో

లోక కళ్యాణార్థమై విశ్వ సంరక్షణకై

మొదటిసారి పంచముఖి వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు

విశేషం గా పూజలు యజ్ఞాలు అభిషేక కార్యక్రమాలు

అమ్మవారిని దర్శించండి అనుగ్రహం పొందండి

**మక్తల్ సమయజ్యోతి**





వారాహి మాత నవరాత్రులలో అమ్మవారిని చూసిన దర్శించుకున్న భక్తులకు సిరి సంపదలు కలుగుతాయని అంబాత్రాయ క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి అన్నారు,మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబత్రాయ క్షేత్రంలో శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి ఆధ్వర్యంలో మొదటిసారి పంచముఖి వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణార్థమై విశ్వ సంరక్షణకై పూజలు యజ్ఞాలు అభిషేక కార్యక్రమాలు 18 మంది ఆచారుల చేత 3లక్షల 86 వేల జపము 38వేల 600 దర్పణం 18 వేల వారాహి మాత మూలమంత్రం అవనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మనీ తెలిపారు, ఈ నవరత్నాలలో అమ్మవారిని దర్శించుకున్న వారికి సర్వ శత్రు నివారణ సర్వ భాద లు నివారణ సర్వరోగ నివారణలతోపాటు సర్వసంపదలు కూడా సిద్ధిస్తాయని తెలిపారు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి భక్తులు విశేషంగా తరలివస్తున్నారని తెలిపారు,

# కోల్‌కతాలో మరో దారుణ ఘటన

## లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

కోల్‌కతా,జూన్27(సమయజ్యోతి):

మెడికల్ విద్యార్థిని హత్యాచాగర ఘటన మరువక ముందే కోల్‌కతాలో మరో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ లా విద్యార్థినిపై కళాశాల ప్రాంగణంలోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఇటీవల ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసిన సంగతి తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 25 రాత్రి ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై భాజపా నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయ మేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది. ప్రతి నిందితుడికి శిక్ష పడేవరకు ఊరుకోం' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో వాంగ్మూలం నమోదు

## సిట్ ముందు వివరణ ఇచ్చిన కామారెడ్డి కాంగ్రెస్ నేత

హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):

ఫోన్ ట్యాపింగ్ కేసులో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు దేవరాజు గౌడ్ సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారు. 2023 ఎన్నికల సమయంలో దేవరాజు గౌడ్ ఫోన్ ట్యాప్ అయ్యింది. దీంతో సిట్ అధికారుల నుంచి సమాచారం అందడంతో వాంగ్మూలం ఇచ్చేందుకు శుక్రవారం జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయనికి దేవరాజు వచ్చారు. కాంగ్రెస్ నేత నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం దేవరాజు మీడియాతో మాట్లాడారు.సిట్ పిలుపు మేరకు వాంగ్మూలం ఇవ్వడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. 2023 ఎలక్షన్ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా నుంచి పోటీ చేశారని... అదే సమయంలో తాను కూడా ఆ జిల్లా గెలుపు బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. తమ ప్రణాళికలు తెలుసుకునేందుకే ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని చెప్పారు. చట్టానికి వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో తన ఇంటిలో అక్రమంగా సోదాలు చేశారని అన్నారు. ఎలక్షన్ టైమ్‌లో తన ఫోన్ ట్యాప్ అయినట్టు అనుమానం వచ్చిందని చెప్పుకొచ్చారు. ఆ టైంలో తనతో పాటు కుటుంబ సభ్యులు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసి ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు వ్యక్తుల్ని గుర్తించి శిక్షించాలని దేవరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మరోవైపు చేవెళ్ల ఎంపీ, బీజేపీ నేత కొండ విశ్వేశ్వర్ రెడ్డి కూడా సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. 2023 నవంబర్‌లో ఎంపీ ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు.. వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా సమాచారం అందజేశారు. ఉదయం ఎంపీ.. సిట్ కార్యాలయానికి రాగా.. ఆయన స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. మునగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులు చూపించారని.. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాక తన ఫోన్‌ట్యాప్ అయినట్లు కన్ఫామ్ అయ్యిందని ఎంపీ కొండ విశ్వేశ్వర రెడ్డి వెల్లడించారు.

# విమాన ప్రమాద బాధితులకు సాయం

## ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా

న్యూఢిల్లీ,జూన్27(సమయజ్యోతి):

ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాట్గా ÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.

# అన్నపూర్ణ క్యాంటీన్... బిఆర్ఎస్ పథకమా ?

## ఇప్పుడు ఇందిర పేరును పెట్టడంలో ఆంతర్యం

## కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు

హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):

ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందో అన్న ఆలోచన మాని పేర్లను మార్చే పనిలో పాలకులు పడ్డారు. గతంలో ఎపిలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును వైఎస్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీ జగన్ మార్చారు. కడను వైఎస్ఆర్‌గా మార్చారు. ఇప్పుడు తెలంగాణలో అవసరం లేకున్నా కొన్న పేర్లు మార్చడంపై ప్రజలు ఛీదరించుకుంటున్నారు. హైదరాబాద్ నగరంలోని రూ.5 అన్నపూర్ణ భోజన కేంద్రాలకు త్వరలోనే కొత్త రూపు రాబోతోంది. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయం మేరకు, ఇవి ఇకపై 'ఇందిరా క్యాంటీన్లు'గా పిలుస్తారు. అన్నపూర్ణ అన్నది ఎంతోమంచి పేరు. దీనిని తొలగించి ఇందిర అని తగిలించడం బుద్ధి తక్కువ పని తప్ప మరోటి కాదు. ఇలా మర్చామని ఎవరూ కోరలేదు. కెబిఆర్ పార్క పేరును మార్చాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. దానిని పట్టించుకోలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమయంలో ఈ భోజన కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి 'అన్నపూర్ణ' పేరుతో ప్రజలకు వినియోగంలో ఉన్నాయి. అప్పుడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కేంద్రాల సంఖ్యను విస్తరించినప్పటికీ, పేరును మాత్రం మార్పు చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, ఈ కేంద్రాలకు ఇందిరా గాంధీ పేరిట 'ఇందిరా క్యాంటీన్లు'గా పునర్నామకరణ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం మధ్యాహ్న భోజనానికి మాత్రమే ఈ కేంద్రాలు సేవలందిస్తున్నాయి. త్వరలోనే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను కూడా రూ.5కే అందించేలా చర్యలు చేపడుతున్నారు. భోజన కేంద్రాల మెనూనూ తిరిగి డిజైన్ చేస్తున్నారు. ప్రతి ప్లేట్‌లో 400 గ్రాముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూరగాయ కూర, 15 గ్రాముల ఊరగాయను సమతుల్యంగా చేర్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఇకపై ఈ కేంద్రాలను తాత్కాలిక షెడ్‌ల నుంచి శాశ్వత కట్టడాలుగా మార్చే పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం చాలా కేంద్రాలు తుప్పుపట్టిన షెడ్‌ల్లో, శిథిలావస్థలో ఉన్న గదుల్లో నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఒక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తీసుకుంది. అందులో పేర్కొన్న సూచనల ఆధారంగా పునః నిర్మాణ చర్యలు చేపట్టనున్నారు. భవిష్యత్తులో కొత్త క్యాంటీన్లను కూడా ప్రారంభించాలన్న ఆలోచనతో ఉంది. ఇప్పటివరకు ఈ అన్నపూర్ణ కేంద్రాల ద్వారా దాదాపు 10 కోట్ల భోజనాలు పేదలకు అందించినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఆకలితో ఉన్న ప్రజలకు ఈ క్యాంటీన్లు పెద్ద ఆశ్రయంగా నిలిచినట్లు గుర్తు చేశారు. అయితే హఠాత్తుగా పేరు మార్చాలన్న తీరు మాత్రం విమర్శలకు గురవుతోంది. ఇదో పనికిమాలిన చర్యగానే అందరూ ఖండించాలి.

# జగన్నాథ రథయాత్ర సంబరం

## భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

## తీరం వెంట

## సిసి కెమరాలతో పర్యవేక్షణ

పూరి,జూన్27(సమయజ్యోతి):

ఒడిశాలోని పూరీలో జగన్నాథ రథయాత్ర అట్టహాసంగా, శోభాయమానంగా ప్రారంభమైంది. ఏటా ఆషాఢ మాసం శుక్ల పక్ష ద్వితీయ తిథి పర్వదినాన జగన్నాథుని రథయాత్రను చేపడతారు. ఈ విశ్వవ్యాప్త భారీ రథయాత్రను వీక్షించేందుకు ఇందులో పాల్గొనేందుకు దేశవిదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. పూరీనగర వీధులన్నీ జై జగన్నాథ్! అనే భక్తుల నినాదాలతో ప్రతిధ్వనించాయి. భారీ జనసందోహం రాకను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంతం వెంబడి విస్తృత స్థాయిలో బలగాలను మోహరించింది. నగరాన్ని హై-సెక్యూరిటీ జోన్‌గా మార్చారు. ఎఐ ఆధారిత నిఘా, రియల్ టైమ్ టెక్నాలజీతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సుందరరథంపై కొలువుదీరిన జగన్నాథుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి దేవి సుభద్రలు గుండిచా ఆలయానికి ఊరేగింపుగా తరలివెళతారు. ఇక్కడ జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్రలు వారం రోజుల పాటు సేదతీరతారు. ఆ తర్వాత బహుదా యాత్ర ద్వారా ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు. కాగా, ఈ భారీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రభుత్వ యంత్రాంగం అత్యాధునిక భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసింది. పదివేలకు పైగా సిబ్బందిని తీరం వెంట మోహరించింది. కీలక ప్రాంతాలలో 275 కంటే ఎక్కువ ఎఐ ఆధారిత సిసి కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. భారీ జనసందోహం పాల్గొంటున్నందున్నఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి ఒడిశా పోలీసులు ఎనిమిది కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు దళాలతో సహా సుమారు 10,000 మంది సిబ్బందిని మోహరించారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ స్నిపర్ల సాయంతో గ్రాండ్ రోడ్డు వెంబడి రక్షణ బాధ్యతలను చేపట్టారు. తీరప్రాంత భద్రతను కోస్ట్ గార్డ్, భారత నావికాదళం నిర్వహిస్తున్నాయి. భద్రతా కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పూరీలో తొలిసారిగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఒడిశా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైబి ఖురానియా మాట్లాడుతూ, రియల్ టైమ్ పర్యవేక్షణ కోసం పట్టణం అంతటా, కోణార్క్‌కు వెళ్లే మార్గాల్లో 275 కి పైగా ఎఐ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు డ్రోన్లు, బాంబు స్క్వాడ్లు, యాంటీ-సాబోటేజ్ బృందాలు, డాగ్ స్క్వాడ్లు, మెరైన్ పోలీసులు కూడా విస్తృతమైన ఏర్పాట్లలో భాగమయ్యారు. ఉరుములు, ఈదురుగాలులు వీచే అవకాశమున్నందున, భారత వాతావరణ శాఖ పూరీతో సహా అనేక జిల్లాల్లో భక్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. కాగా, రథయాత్రకు ఒక రోజు ముందు వేలాది మంది భక్తులు 'నవయవ్వన దర్శనం' లో పాల్గొన్నారు. దేవతల కళ్లకు రంగులు వేసే 'నేత్రోత్సవం' వీక్షించగలిగారు. రహస్య మందిరంలో15 రోజుల పాటు దేవతలను ఉంచాక ఆచారం ప్రకారం జూన్ 11న భక్తులకు ఈ దర్శనం చేసుకునే అవకాశం లభించింది.

# గుజరాత్ రథయాత్రలో అపశృతి

## జనసమూహం చూసి ఏనుగు బీభత్సం

## జనం పరుగులతో తొక్కిసలాట

గాంధీనగర్,జూన్27(సమయజ్యోతి):

నేడు జగన్నాథుడి రథయాత్ర ప్రతి ఏటా ఆషాఢ శుద్ధ విదియ నాడు జరిగే రథయాత్రను దేశ వ్యాప్తంగా భక్తులు ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఇవాళ పలు ప్రధాన నగరాల్లో జగన్నాథుడి రథయాత్రకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో గుజరాత్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. గుజరాత్‌లోని గోల్‌వాడ వద్ద జగన్నాథుడి రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రథయాత్ర కోసం తీసుకొచ్చిన ఓ ఏనుగు జనసమూహాన్ని చూసి బీభత్సం సృష్టించింది. అదుపుతప్పి జనంపైకి దూసుకెళ్లింది. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏనుగు దాడి నుంచి తప్పించు కునేందుకు ఎక్కడివారు అక్కడ పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆ ఏనుగును అదుపు చేశారు. తొక్కిసలాటలో గాయపడిన భక్తులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.



# ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

## అనవసర నేతలను విచారిస్తున్న సిట్

## ఫిర్యాదు చేసిన తనను మాత్రం దూరం పెట్టారు

## దుబ్బాక నుంచే ట్యాప్ అయినట్లు పలుమార్లు ఫిర్యాదు

## మెద్ బిజెపి ఎంపి రఘునందన్ రావు వెల్లడి

హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):



దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిదగుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించు కోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమ్జర్గ÷న్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళ్ళు లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.

# జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

## ఇంధనం నిలిపవేసేందకు సర్కార్ సన్నాహాలు

న్యూఢిల్లీ,జూన్27(సమయజ్యోతి):

జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్టక్చ్రర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆ÷ఎఆఅ) ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా సిస్టమ్‌ల సహాయంతో ఇంధన స్టేషన్‌లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ-ఔఅఖీ ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఢిల్లీలో జీవితకాలం ముగిసిన బైకుల సంఖ్య 62 లక్షలు ఉండగా.. నాలుగు టైర్ల వాహనాల సంఖ్య 41 లక్షలు. ఇక, ఔఅఖీ (నేషనల్ క్యాపిటల్ రీజియన్)ను పరిగణనలోకి తీసుకుంటే.. హర్యానాలో సుమారు 27.5 లక్షల వాహనాలు, ఉత్తరప్రదేశ్‌లో 12.4 లక్షలు, రాజస్థాన్‌లో 6.1 లక్షల వాహనాలు జీవితకాలం ముగిసిపోయాయి. 2018లో, సుప్రీంకోర్టు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది.

# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

## ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు

హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):

తెలంగాణ హైకోర్టు ంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లో నే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నా యన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది.

# టెన్త్ అడ్వాన్స్‌డు సప్లింమెంటరీ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):

తెలంగాణలో సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఉత్తీర్ణతా శాతము 73.35గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలకు మొత్తం 42,834 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 38,741 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 28,415 మంది విద్యార్థుల ఉత్తీర్ణులయ్యారు. బాలురు సాధించిన ఉత్తీర్ణతా శాతము 71.05, బాలికల ఉత్తీర్ణతా శాతము 77.08గా ఉంది.బాలికలు, బాలుర కంటే 6.03 ? అధికంగా ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో జనగామ జిల్లా అన్ని జిల్లాల కంటే 100 శాతము ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. సంగారెడ్డి జిల్లా అన్ని జిల్లాల కంటే అతి తక్కువ ఉత్తీర్ణత శాతము అనగా 55.90 సాధించి చివరి స్థానములో ఉంది. ఫలితాల కోసం ఈ లింక్ పై క్లిక్ చేయండి.

# విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదు

## మరోమారు స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి

విశాఖపట్నం,జూన్27(సమయజ్యోతి):

కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉద్ఘాటించారు. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.



# తిరుమలలో కళార్చన పేరుతో వసూళ్లు

## హైకోర్టు ఆదేశాలతో ప్రదర్శనకు అనుమతి

తిరుమల,జూన్27(సమయజ్యోతి):

తిరుమలలో నృత్యకళాకారులతో అరంగేట్రం చేయిస్తామని చెప్పి ఓ నిర్వాహకుడు కళాకారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. ఈ ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలమేరకు.. తెలంగాణలోని ఖాజీపేటకు చెందిన అభిషేక్.. అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ, అన్నమయ్య సాహితీ కళా వికాసపరిషత్ పేరుతో ఓ సంస్థ నిర్వహిస్తున్నారు. దీని ద్వారా 'శ్రీ శ్రీనివాస కళార్చన' పేరుతో తిరుమలలోని స్థానిక ఆస్థాన మండపంలో కళాకారులచే నృత్యప్రదర్శన, అరంగేట్రం, కళాప్రదర్శనలు ఇప్పిస్తామని చెప్పి ఆసక్తి ఉన్న వారి నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.2వేల నుంచి రూ.5వేల వరకు వసూలు చేసి వారి నృత్యప్రదర్శనకు సమయం, తేదీ నిర్ణయించి.. ఓ లేఖ, గుర్తింపు కార్డు ఇచ్చాడు. ఈ ప్రదర్శనకు సంబంధించి ఈనెల 21న తితిదే హిందూధర్మప్రచార పరిషత్ వద్ద అనుమతి తీసుకున్నాడు. అయితే నిర్వాహకుడు అభిషేక్ కళాకారుల నుంచి నగదు వసూలు చేసినట్లు తితిదేకి ఫిర్యాదులు రావడంతో ఈ విషయాన్ని తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే ప్రదర్శనను నిలుపుదల చేయాలని అదనపు ఈవో ఆదేశాలతో తితిదే సదరు సంస్థకు ఇచ్చిన అనుమతిని నిలిపివేసింది. తితిదే నిర్ణయంపై నిర్వాహకుడు అభిషేక్ హైకోర్టును ఆశ్రయించాడు. కళాకారుల నుంచి నగదు వసూలు చేయడంతో సంస్థ అనుమతులను రద్దుచేశామని న్యాయస్థానానికి తితిదే తరఫు న్యాయవాదులు వివరించారు. అయితే, ముందస్తుగా నిర్ణయించిన కార్యక్రమం కావడంతో తితిదే సదరు సంస్థకు అనుమతి ఇవ్వాలని.. సంస్థ నిర్వాహకుడి అక్రమాలపై తితిదే విజిలెన్స్‌తో విచారణ జరిపి నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు తితిదే ఈనెల 27, 28 తేదీల్లో రోజుకు 600 మంది చొప్పున 1200 మందికి స్థానిక అస్థాన మండపంలో నృత్యప్రదర్శనకు అనుమతించింది. అయితే అనుమతించిన దానికంటే అధికంగా నృత్యకళాకారులకు ఆహ్వానం పంపింది. దీంతో వారందరూ తిరుమల ఆస్థాన మండపం వద్దకు చేరుకోగానే 600 మందినే అనుమతించి మిగిలిన వారిని బయట నిలిపివేశారు. వీరంతా ఆందోళన వ్యక్తం చేయడంతో అధికారుల ఆదేశాలతో మిగిలిన కళాకారులను ప్రదర్శనకు అనుమతించారు.

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి**

**ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు**

**ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబి ఉందని వెల్లడి**

సిద్దిపేట,జూన్27(సమయజ్యోతి):



హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహాకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్టులు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడి పండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా 11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ 1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 250 పడకల ఆస్పత్రి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని అన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్-2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. 'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. ఒక్క ప్రాజెక్ట్ నిర్మించలేదు. గత ప్రభుత్వం పదేళ్లలో గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు. ఇప్పుడు పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేస్తున్నారు..త్వరలోనే పంట పొలాలకు సాగు నీరు అందిస్తాం. మీరు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము అంత అండగా ఉంటాం. రాష్ట్రాన్ని విడగొట్టి హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క వార్డు మెంబర్ కూడా లేరు. తెలంగాణ కోసం సోనియా గాంధీ అక్కడ పార్టీని త్యాగం చేశారు. హుస్నాబాద్‌లో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేవి చాలా ఉన్నాయి. మేము అంతా అండగా ఉంటాం. వచ్చే ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్‌కి లక్ష ఓట్ల మెజారిటీ రావాలి. దాదాపు 15 కిలోమీటర్లు ర్యాలీ చేసిన మీకు ధన్యవాదాలు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడం.. ఫారెస్ట్ అనుమతులు అయిపోయాయి... కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయి. బండి సంజయ్ హుస్నాబాద్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకాలేకపోతున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ సహకరిస్తారని ఆశిస్తున్నాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్‌ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి అండగా ఉంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తమ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ లాంటివి ,ఇందిరమ్మ ఇళ్లు , ఎన్నికల కోసం బీఆర్ఎస్ హయాంలో వదిలేసిన ప్రతి పనిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ప్రాజెక్టులు ఉన్న జిల్లా ఇక్కడికి ఇన్‌చార్జి మంత్రిగా వచ్చానని తెలిపారు. తమ ప్రభుత్వానికి ఇబ్బంది అయిన నిన్నటి వరకు రూ.40 వేల కోట్లు రైతులకు ఇచ్చామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 'వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేశాం. అధికారం కోల్పోయిన వారు మమ్మల్ని విమర్శిస్తే అర్థం లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతున్నాం. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం. ఎకరాకు లక్ష రూపాయల దిగుబడి వచ్చే పంట ఆయిల్ ఫామ్. కోతులకు వర్షాలకు నష్టం జరిగే పంట కాదు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదు అన్ని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి. ఆయిల్ ఫామ్ ఎకరాకు రూ.50 వేలు అంతర పంటలకు డబ్బులు ఇస్తున్నాం.ఆయిల్ ఫామ్‌కి దిగుబడి వచ్చేలా చేస్తాం. హార్టికల్చర్ పంటలు పండించండి.. మా ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది. పొన్నం ప్రభాకర్ అందరిని శాసించే మంత్రి. పొన్నంకు కేంద్ర పెద్దలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. హాస్పిటల్, ఇంజనీరింగ్ కాలేజ్, గౌరవెల్లి ప్రాజెక్టులు మాత్రమే కాదు. ఇక్కడి ప్రజలు అడిగిన పనులు మూడేళ్లలో పూర్తి చేస్తాం. మంత్రి పొన్నం బడుగు వర్గాలకు ఆదర్శంగా ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర

హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):

భాగ్యనగరంలో జగన్నాథుడి రథయాత్ర ఘనంగా కొనసాగింది. ఇస్కాన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్, లోయర్ ట్యాంక్ బండ్ వద్దనున్న ఇస్కాన్ మందిరాల నుంచి వేర్వేరుగా ఈ కార్యక్రమాలు కొనసాగాయి. నగరవాసులు భారీగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ ఇస్కాన్ టెంపుల్ నుంచి బయల్దేరిన రథయాత్ర మోండామార్కెట్ నుంచి వెళ్తుండగా.. మహిళలు అందమైన రంగవల్లులు వేసి జగన్నాథుడికి స్వాగతం పలికారు.

# చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి

## జిందాల్ ప్లాంట్ సందర్శించిన బాబు-మరో ఆరుచోట్ల ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి

గుంటూరు,జూన్27(సమయజ్యోతి):

చెత్తనుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న పరిశ్రమ వల్ల ఎంతో మేలు జరుగుతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కొత్తపాలెంలోని జిందాల్ ప్లాంట్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. గుంటూరులో ఏఐ హ్యాకథాన్ కార్యక్రమం అనంతరం ఆయన చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే జిందాల్ ప్లాంట్‌కు వచ్చారు. విజయవాడ, గుంటూరు నగరపాలికలతో పాటు మరో 10 మున్సిపాలిటీల నుంచి నిత్యం 1400 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను సేకరించి ఇక్కడికి చేరుస్తున్నారు. ప్లాంట్‌లో వ్యర్థాలను వేరు చేయడం, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన వివరాలను కంపెనీ ప్రతినిధులు వివరించారు. తరలిస్తున్న చెత్త, తయారవుతున్న విద్యుత్, దాన్ని ఎలా వినియోగిస్తున్నారనే వివరాలు సీఎం అడిగి తెలుసుకున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం హయాంలో ఈ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ప్లాంట్ అందుబాటులోకి వచ్చి విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. రాష్ట్రంలో మరో 6చోట్ల ఈ తరహా ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. జిందాల్ ప్లాంట్ కంటే మెరుగ్గా మిగతా వాటిని ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. పురపాలకశాఖ మంత్రి నారాయణ, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కవిత వ్యాఖ్యలపై చంద్రబాబును లక్ష్యంగా చేసుకున్న వ్యాఖ్యలకు గల్లపల్లి ఆనంద్ తీవ్ర స్పందన

**సిర్పూర్, జూన్ 27, సమయ జ్యోతి న్యూస్**



తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆధిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ మరియు సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జిగా ఉన్న గుళ్లపల్లి ఆనంద్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఆమె రాజకీయ తలబిరుసుపనులను, ఆమెకు ఉన్న నైతిక హక్కును ప్రశ్నించారు."దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రానికి చెడు పేరు తీసుకొచ్చిన లిక్కర్ స్కామ్‌లో చిక్కుకుని తీహార్ జైలులో నెలల తరబడి శిక్ష అనుభవించిన వ్యక్తి, ప్రగతి దిశగా పరిపాలనకు మార్గనిర్దేశకుడైన చంద్రబాబును విమర్శించే హక్కు కవితకు లేదు" అని ఆనంద్ ఆగ్రహంతో అన్నారు.కవిత చేసిన వ్యాఖ్యలను ఆనంద్ అసత్య ప్రచారం మరియు ప్రజాప్రత్యామ్నాయ దృష్టి మళ్లింపు చర్యలుగా అభివర్ణిస్తూ, అవి ఆత్మరక్షణకోసమేనని అన్నారు."కదలని బొమ్మకు కవితలు చెప్పినా, మారని మనిషికి నీతులు చెప్పినా ఒకటే%శా% ఇది కవితకు బాగా సరిపోతుంది" అని వ్యాఖ్యానించారు.

**పోలవరం%-%బనకచర్ల ప్రాజెక్టు: తప్పుగా అర్థం చేసుకున్న దూరదృష్టి నిండిన చర్య**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పోలవరం%-%బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ పై ఆనంద్ గట్టిగా మద్దతు తెలిపారు. గోదావరి వరదనీటిని వృథా కాకుండా నిలిపి, రాయలసీమ మరియు పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని చెప్పారు."ఇది ఆంధ్రా %జం% తెలంగాణ అనే అంశం కాదు. ఇది జాతీయ నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడానికి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం. కానీ నాయకులు గల దూరదృష్టితో కాకుండా విమర్శలకే పరిమితం అవుతున్నారు," అని అన్నారు.

**"కేసీఆర్ పాలన వైఫల్యాలపై నిశ్శబ్దం ఎందుకు?"**

కవిత రాజకీయ నేపథ్యంపై దృష్టిసారి ంచిన ఆనంద్ మరియు టీడీపీసీనియర్ నాయకుడు బక్కని నర్సింలు,ఆమె తండ్రి కె. చంద్రశేఖర్ రావుముఖ్యమంత్రి హోదాలో చేసినఅవకతవకలపై మాటా ్డే ధైర్యం ఎందుకు లేదని ప్రశ్నించారు."కవితకు కాలేశ్వరంఅవక తవకలు, అప్పుల భారం, హరీష్ రావు ఆర్థిక అక్రమాలపై మాట్లాడేసమయం లేదా ధైర్యం లేదా?" అనినర్సింలు నిలదీశారు.అలాగే, కేటీఆర్పై ప్రజలలో ఉన్న అపోహలను ప్రస్తావిస్తూ ం రేసింగ్, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ లాంటివివాదాలపై స్పందించాలన్నారు."ఇతరులను నైతికంగా విమర్శించే ముందు, మీ ఇంట్లో దాగున్న అవకతవకలపై మీరే నిశితంగా ఆలోచించండి," అని ఘాటుగా స్పందించారు.

**"అందరికీ రాజకీయ పాఠాలు నేర్పింది టీడీపీనే"**

కేసీఆర్ మరియు ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టింది తెలుగుదేశం పార్టీ నుంచేనని ఆనంద్ గుర్తు చేశారు."చంద్రబాబు నాయకత్వంలోనే రాజకీయాన్ని నేర్చుకున్న వారు ఈరోజు అదే పార్టీపై విమర్శలు చేయడం దౌర్భాగ్యకరం. ఇది రాజకీయ స్వార్థానికి నిదర్శనం" అని వ్యాఖ్యానించారు.ఆనంద్ అన్నారు ం టీడీపీ సుదీర్ఘ పరిపాలనా అనుభవంతో, అభివృద్ధి నిబద్ధతతో, నాయకత్వ గుణాలతో కొనసాగుతోందని, అలాంటి వారిని విమర్శించే అర్హత కవితకు లేదని.

**కుంభకోణాల కుటుంబం నైతికత గురించి మాట్లాడలేరు**

వీడియో చివర్లో ఆనంద్, బీఆర్ఎస్ నాయకత్వాన్ని "కుంభకోణాల కుటుంబం"గా అభివర్ణించారు. తెలంగాణ సెంటిమెంట్ పేరిట అధికారంలోకి వచ్చి, అనేక అవినీతులకు పాల్పడి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు."ఈ కుటుంబానికి నిజమైన పరిపాలన, ప్రజాసేవ గురించి ఏమి తెలుసు? ఇదంతా దృష్టిమార్పు కోసం చేస్తున్న నాటకమే," అని అన్నారు.అనంతరం, ప్రజలు ఇలాంటి రాజకీయ యంత్రచాలిత వ్యాఖ్యలకు లోనవకూడదని హెచ్చరిస్తూ, పనితీరు ఆధారంగా నాయకులను తీర్పు ఇవ్వాలి, శబ్దం ఆధారంగా కాదు అని స్పష్టం చేశారు.రాష్ట్రాల మధ్య సామరస్య భావనతో చర్చలు జరగాలి, ముఖ్యంగా నీటి పంపకం మరియు అభివృద్ధి ప్రాజెక్టులపై, అనవసరమైన దూషణలు, విమర్శలు మానుకోవాలన్నారు.

# రేవంత్ రెడ్డి పాలనలో వికలాంగుల కోసం స్వర్ణ యుగం ప్రారంభం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**హైదరాబాద్ జూన్ 27 సమయ జ్యోతి న్యూస్**



తెలంగాణ రాష్ట్ర వికలాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వికలాంగుల కోసం ఒక స్వర్ణ యుగం ప్రారంభమైందని పేర్కొన్నారు. హెలెన్ కిల్లర్ 145వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి, ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన వెంటనే వికలాంగుల సంక్షేమం కోసం ఉత్తర్వులపై సంతకం చేసిన తొలితర భారత ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు.

ఈ సందర్భంగా హెలెన్ కిల్లర్ చిత్రపటానికి పూలమాల వేసిన మంత్రి, ఆమెను ధైర్యం, దీక్షకు ప్రతీకగా అభివర్ణించారు. పుట్టుకతో మూగ, చెవుడు మరియు అందురంగా ఉన్నా, హెలెన్ కిల్లర్ రచయితగా, విద్యావేత్తగా, సామాజిక కార్యకర్తగా 19వ శతాబ్దంలోనే చరిత్రలో అత్యంత ప్రభావశీల మహిళగా నిలిచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉన్న బధిరుల పాఠశాల విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేయడం ద్వారా తన అనుబంధాన్ని ప్రదర్శించారు.తాను సామాన్య కుటుంబం నుండి వచ్చినవాడిగా, పేదల బాధలు తెలుసు కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి ఈ సంక్షేమ శాఖలను అప్పగించారని అన్నారు. తాను వికలాంగులకు పెద్దన్నగా ఉండి, వారి సమస్యలను అర్థం చేసుకుని, హక్కులను కాపాడతానని హామీ ఇచ్చారు. త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. గత 40 ఏళ్లుగా వికలాంగుల సంక్షేమానికి తాను తోడుగా ఉన్నానని, ఇప్పుడు కూడా సీఎం రేవంత్ రెడ్డి అండతో మరింత ముందుకెళతానని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ పాలనలో వికలాంగుల కార్పొరేషన్‌కు 10 ఏళ్లలో కేవలం ?64 కోట్లు మాత్రమే కేటాయించగా, ప్రస్తుతం కేవలం రెండేళ్లలోనే ?100 కోట్లు కేటాయించడం సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో చిహ్నంగా నిలుస్తుందని మంత్రి అన్నారు. అదేవిధంగా 2367 స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి ?3.55 కోట్లు, వికలాంగుల వ్యక్తిగత అభివృద్ధికి ?5 కోట్లు విడుదల చేస్తూ తానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇలా చేసిన తొలి మంత్రిగా చరిత్రలో నిలిచానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన తెలంగాణ వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార సమయంలోనే వికలాంగుల సోదరి రజినికి ఉద్యోగం కల్పించడం ద్వారా చరిత్రలోనే ఆయన వికలాంగులకు నిజమైన ఆపద్బాంధవుడిగా నిలిచారని అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో వినూత్న పథకాలతో వికలాంగుల సంక్షేమంలో మెరుగైన మార్పులు తీసుకువచ్చిందని మంత్రి వివరించారు. 40% పైబడి వైకల్యంతో ఉన్నవారికి ఉచిత ట్రైమోటరైజ్డ్ స్కూటర్లు అందించేందుకు జీఓ నెం. 89, వికలాంగుల మధ్య పెళ్లి జరిగితే ?1 లక్ష ప్రోత్సాహకం, ఉన్నత విద్యలో 5% రిజర్వేషన్, కోర్టు ఉద్యోగాల్లో 5% రిజర్వేషన్, నిరుద్యోగులకు ప్రత్యేక జాబ్ పోర్టల్, వికలాంగుల సహకార సంఘాల్లో ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 2010, 2015, 2020 పీఆర్సీల అమలు, హైదరాబాద్‌లో ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 18 బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ, ఇందిరమ్మ ఇళ్లలో 5% రిజర్వేషన్, రాజీవ్ యువ వికాసంలో 5% రిజర్వేషన్ లాంటి అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు.

అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో వికలాంగుల హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశామని పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నదని అన్నారు.ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, వికలాంగుల అభివృద్ధికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, వివిధ స్థాయిలలో ఉన్న అధికారులు, రాష్ట్ర వ్యాప్తంగా 1500 మంది వికలాంగులు, అన్ని వికలాంగుల సంఘాల నాయకులు, మలక్‌పేట్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ రామ్‌నగర్ వైష్ణవికి ఐఐటి బాంబే సీటుబీ పీఆర్‌టియు తెలంగాణ అదిలాబాద్ శాఖ సన్మానం

**అదిలాబాద్:**

అదిలాబాద్ పట్టణం రామ్‌నగర్‌లో నివసిస్తున్న కనక పునారం కూతురు వైష్ణవి ఐఐటి బాంబేలో ప్రఖ్యాత సీటు సాధించారు. ఆమె ఈ గొప్ప విజయాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర పీఆర్‌టియు (అటువంటి ఉద్యోగుల సంఘం) అదిలాబాద్ జిల్లా శాఖ తరఫున సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కనక అభిమాన్ విత్తల్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి ఆడే నూర్ సింగ్, నర్ర నవీన్ యాదవ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, జాదవ్ ప్రకాశ్ జిల్లా కోశాధికారి ముజీబ్ సహా అనేక జిల్లా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.వైష్ణవి కఠిన ప్రయత్నాలకు మద్దతుగా ఈ సన్మానం నిర్వహించి, ఆమెకు విజయశాలిగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక కమ్యూనిటీ నుంచి వెలువడుతున్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడానికి జిల్లా స్థాయిలో చూపిస్తున్న పట్టుదలని ప్రతిబింబిస్తోంది.



## సమస్యలపై స్పందించకుంటే 30న ధర్నా జూడాల ప్రకటన

**హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):**

తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించకపోవడంతో ఈ నెల 30 నుంచి ధర్నా చేపట్టనున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం టీ జూడాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ న్యూటన్ ఓ ప్రకటన విడుదల చేశారు. స్టైఫండ్ చెల్లింపులో జాప్యం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, బోధనా సిబ్బంది కొరత, స్కాలర్‌షిప్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో ఆలస్యంపై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రం అందజేసిన ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30 నుంచి చేపట్టిన ధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా జూడాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళితులకు అన్యాయం

### ఇలాంటి వివక్ష గతంలో ఎప్పుడూ చూడలేదు

### బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ విమర్శలు

**హైదరాబాద్,జూన్27(సమయజ్యోతి):**

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో దళితుల పట్ల చూపిస్తున్న వివక్ష ఆర్ఎస్పీ మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా, వేణు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్‌ను ఆపేసిన ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. అంటే మీ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌లో వాట్సాప్‌లో బీఆర్ఎస్ స్టాటస్ పెట్టుకుంటే, ఎస్సీలైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనవసరం లేదని షరతులు విధించి ప్రోగ్రాం తయారు చేసింద్రన్న మాట! మరీ ఇంత చిల్లర పాలనా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీతోపాటు కేసీఆర్ ఫొటో వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకు బుధవారం మంత్రి వివేక్ నిర్వహించే కార్యక్రమంలో తనకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్‌ను ఆపేసినట్టు మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా ? వేణు దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఉదయం పోలంపల్లిలోని తమ గుడిసె ముందు మాట్లాడారు. ఎస్సీ మాదిగ అయినందునే వివక్ష చూపి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ ఇవ్వలేదని ఆరోపించారు. ఈ విషయమై ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి సృజనను కలిస్తే.. మంత్రి పీఏ ప్రొసీడింగ్ ఆపేయమని చెప్పారని, బీఆర్ఎస్ స్టేటస్‌లు ఎందుకు పెడుతున్నారని పంచాయతీ కార్యదర్శి పేర్కొనడంతో వారు కంగుతిన్నారు. వాట్సాప్ స్టేటస్ పెట్టడం వల్లే మంత్రి పీఏకు ఫిర్యాదు వెళ్లిందని, అందుకే ప్రొసీడింగ్ ఇవ్వడం లేదని ఆమె తెలిపినట్టు వారు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం అర్హులందరికీ ఇందిరమ్మ ఇవ్వాలని చెప్తున్నారని, ప్రజాపాలన అంటే ఇదేనా? అని వారు ప్రశ్నించారు. ప్రొసీడింగ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

## మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

### సంస్థాగత ఎన్నికల నిర్వహణ బాధ్యతలు

**న్యూఢిల్లీ,జూన్27(సమయజ్యోతి):**

మూడు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల అధికారులను బీజేపీ శుక్రవారంనాడు నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ నియామకాలు జరిపింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు మహారాష్ట్రకు, హర్ష్ మల్హోత్రా ఉత్తరాఖండ్‌కు, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పశ్చిమబెంగాల్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులుగా నియమితు లయ్యారు. మూడు రాష్ట్రాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యుల ఎన్నికలకు కేంద్రం తరఫు ఇన్‌చార్జులుగా వీరు వ్యవహరిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల పక్రియ కొనసాగుతోంది. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ఆయా రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. 37 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉండగా, జాతీయ అధ్యక్ష ఎన్నికల పక్రియకు కనీసం 19 చోట్ల ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుంది. ఇంతవరకూ 14 చోట్ల పార్టీ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. బీజేపీ కీలక రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లోనూ పార్టీ సంస్థాగత ఎన్నికలు ఇంకా పూర్తికాలేదు. ఈ రాష్ట్రాలకు జనవరిలోనే రాష్ట్ర ఎన్నికల అధికారులను పార్టీ నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్ల పాటు ఉంటుంది. 2020 జనవరిలో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడి పగ్గాలు చేపట్టారు. అయితే 2024లో లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. కొత్త అధ్యక్షుడి నియామకం జరిగేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

# జగన్ కాన్వాయ్ ఢీకొని సింగయ్య మృతి

## విచారణలో భాగంగా జగన్ వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు

**గుంటూరు,జూన్27(సమయజ్యోతి):**

పల్నాడు జిల్లా రెంటపాళ్లలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో సింగయ్య అనే వృద్ధుడు మాజీ సీఎం కారు కింద నలిగి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా జగన్ రెడ్డి వాహనాన్ని రవాణా శాఖ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. సింగయ్య మృతిపై ఇప్పటికే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంచారు. ఈ క్రమంలో ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్‌ను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరిగాయి. కాగా.. ఇటీవల రెంటపాళ్ల పర్యటనకు జగన్ వచ్చిన సందర్భంగా గుంటూరు ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ అధినేత కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై గుంటూరు నల్లపాటు పీఎస్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్ మోహన్ రెడ్డి, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, విడుదల రజినీ, పేర్నినాని పేర్లు చేర్చారు.  ÷ిసు నమోదు అనంతరం నల్లపాడు పోలీసులు సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణించిన కారును తాడేపల్లికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఆ కారును గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉంచారు. ఈరోజు గుంటూరుకు చెందిన రవాణా శాఖ అధికారులు.. జగన్ కారు ఫిట్ నెస్‌ను చెక్ చేశారు. ఆర్టీవోకు చెందిన మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఓ టీం గుంటూరు ఎస్పీ కార్యాలయానికి వచ్చి జగన్ వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనం ఫిట్‌గా ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. యితే జగన్ వాహనం విషయంలో గుంటూరు ఎస్పీ రెండు రకాల ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. తొలుత జగన్ పర్యటన రోజు 0001 సఫారీ వాహనం ఢీకొని సింగయ్య మృతిచెందారని ప్రకటించారు. నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే పడి సింగయ్య మృతి చెందిన వీడియో బయటకు రావడంతో గుంటూరు ఎస్పీ మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ వాహనం కింద పడే సింగయ్య మృతి చెందినట్లు చెప్పారు. అలాగే ఈ ప్రమాదానికి సంబంధించి డ్రైవర్ రమణారెడ్డి, జగన్‌తో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. దీనిపై గుంటూరు జిల్లా పోలీసులపై కూడా అనేక విమర్శలు వచ్చిన నేపథ్యంలో.. తదుపరి విచారణలో ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చూడాలని గుంటూరు పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు ఏపీ హైకోర్టులో మాజీ సీఎం జగన్‌కు స్వల్ప ఊరట లభించింది. సింగయ్య మృతి ఘటనలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్ట్‌లో జగన్ క్వాష్ పిటీషన్‌ను దాఖలు చేశారు. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా.. జగన్ తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. అయితే కేసు విచారణను జూలై 1కి (మంగళవారం)కు వాయిదా వేసింది కోర్టు. అప్పటి వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.



# గుడివాడ కోర్టులో కొడాలి నాని ముందస్తు బెయిల్

**గుడివాడ,జూన్27(సమయజ్యోతి):**

సుదీర్ఘ విరామం తర్వాత గుడివాడలో మాజీమంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నాని ప్రత్యక్షమయ్యాడు. ఓ కేసులో ముందస్తు బెయిల్ కోసం శుక్రవారం) గుడివాడ కోర్టుకు ఆయన హాజరయ్యారు. అయితే.. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు వస్త్రదుకాణంపై దాడి కేసులో ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు కొడాలి నాని దరఖాస్తు చేసుకున్నారు. కింద కోర్టులో బెయిల్ తీసుకోవాలన్నహైకోర్టు ఆదేశాలతో ష్యూరిటీ పత్రాలు సమర్పించేందుకు గుడివాడ కోర్టుకు కొడాలి నాని హాజరయ్యారు. ఆ కేసులో బెయిల్‌పై 16 మంది అనుచరులు విడుదలయ్యారు. పోలీస్ కస్టడీలో కొడాలి నాని చెబితేనే దాడి చేసినట్లు పలువురు అనుచరులు అంగీకరించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏడాది తర్వాత గుడివాడలో కొడాలి నాని కనిపించారు. ఆయన రాకతో కోర్టు వద్దకు వైసీపీ శ్రేణులు చేరుకుంటున్నారు.

# వ్యక్తిగతంగా జూలై11న హాజరు కండి

## విద్యాశాఖ కమిషనర్‌కు హైకోర్టు ఆదేశం

**అమరావతి,జూన్27(సమయజ్యోతి):**

హైకోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌కు ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. ఎయిడెడ్ విద్యాసంస్థలలో నియామకాలపై విద్యాశాఖ కమిషనర్‌ను వ్యక్తిగత హాజరుకు ఆదేశించింది. అయితే, ఎయిడెడ్ విద్యా సంస్థలలో ఏళ్ల తరబడి నిలిచి పోయిన నియమకాల విషయంలో విద్యాసంస్థలు దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది.. పాఠశాలలలో నియామకాలు చేపట్టాల్సిందిగా మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులను గతంలోనే జారీ చేసింది న్యాయస్థానం.. అయితే, ఈ ఉత్తర్వులను విద్యాశాఖ అమలు చేయని కారణంగా పాఠశాల యాజమాన్యాలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.. విచారణ జరిపిన హైకోర్టు విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేసింది.. జులై 11వ తేదీన హైకోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చింది..

# దీపావళి నాటికి టిడ్కో ఇళ్ల అప్పగింత

## మంత్రి నారాయణ వెల్లడి

**ఒంగోలు,జూన్27(సమయజ్యోతి):**

టిడ్కో ఇళ్లపై లబ్ధిదారులకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణశు భవార్త చెప్పారు.. ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. మాట్లాడుతూ.. లబ్ధిదారులకు దీపావళి నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు వచ్చినా.. ఉన్నా.. ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నాం అని తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. మున్సిపాలిటీలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కాగా, ఇప్పటికే టిడ్కో ద్వారా నిర్మించిన ఇళ్లను అప్పగించే పనులు వేగవంతం చేసేందుకు సహకరించాలని ఇప్పటికే బ్యాంకర్లను మంత్రి నారాయణ కోరిన విషయం విదితమే.. బుధవారం ఏడీసీఎల్ భవనంలో బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. పీఎంఏవై పథకం విజయవంతానికి బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఇక, దీపావళి నాటికి ఇళ్లను పూర్తి చేయడానికి పెండింగ్ నిధులను విడుదల చేయాలని, కొత్త రుణాలను అందించడంలోనూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే..

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ నా లక్ష్యం

## టూరిజానికే అతిపెద్ద భవిష్యత్

## పర్యాటకంగా ఎపిని అభివృద్ధి చేస్తా

## సీఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,జూన్27(సమయజ్యోతి):**



ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే తన లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. విజయవాడలో నిర్వహించిన టూరిజం కాన్‌క్లేవ్ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఆగస్టు 15లోగా అన్ని సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తామని తెలిపారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్న బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. పర్యాటక శాఖకు సలహాదారుగా ఉండాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారు .విజయవాడలో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారమని, యోగా నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. ప్రధాని మోడీ యోగాను దేశంలో ప్రమోట్ చేస్తున్నారు. అంతర్జాతీయ యోగా డే ఇంత గ్రాండ్ గా జరుగుతుందని ఎవరూ ఊహించలేదని.. కానీ 3 లక్షలకు పైగా విశాఖపట్నంలో పాల్గొని గిన్నిస్ రికార్డ్ సృష్టించారన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ లో వెల్నెస్ కి చిరునామా అవుతుంది. అందరికి యోగ అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నాం. రామ్ దేవ్ బాబాను ఏపీకి టూరిజం సలహాదారుగా ఉండాలని కోరుతున్నానని అన్నారు. కమ్యూనిజం.. సోషలిజం.. క్యాప్టిలిజం.. అన్ని ఇజాలు పోయాయని.. టూరిజం ఒక్కటే మిగిలిందని నేను ఎప్పుడో చెప్పాను. నేను గతంలో టెక్నలాజిని ప్రమోట్ చేశాను. గతంలో బిల్ గేట్స్ తో సమావేశం తర్వాత హైదరాబాద్ లో సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాట్సాప్ లో 700 కు పైగా సేవలు అందుబాటులో ఉన్నాయి. టూరిజం ఒక్కటే ఉద్యోగాలు ఇవ్వగలదు. ప్రకృతి ఆహారం, యోగతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి, శ్రీశైలం తో పాటు అనేక పుణ్య క్షేత్రాలు ఉన్నాయన్నారు. అలాగే కొనసీమ, రాజమండ్రి గోదావరి, మదనపల్లి హార్స్ లీ హిల్స్ వంటి ప్రదేశాలు ఉన్నాయన్నారు. టూరిజం భవిష్యత్ లో గేమ్ చేంజర్ అన్నారు. టూరిజంలో పెట్టుబడులు జీఎస్టీ మినహాయింపు ఉంటుందన్నారు. మోడల్ టూరిజానికి ఏపీ చిరునామాగా ఉంటుందని, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కేవలం 20 వేల హోటల్ రూమ్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. భవిష్యత్ లో హోటల్ రూమ్స్ 50 వేలకు పెరగాలన్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజంలో ప్రపంచం లోనే నెంబర్ 1 అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఏపీలో నదులు వాటర్ ఫ్రంట్ టూరిజం అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రలతోనే అభివృద్ధి సాధ్యం

## ఏఐ హ్యాకథాన్ ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**గుంటూరు,జూన్27(సమయజ్యోతి):**



శాంతిభద్రతలు సరిగా ఉన్నచోటే అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరులోని ఆర్వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు ఏఐ హ్యాకథాన్‌ను సీఎం ప్రారంభించారు. ఐటీ కంపెనీలు, ఏఐ నిపుణులతో ముఖాముఖి అనంతరం ఆయన ప్రసంగించారు. ఇఐటీ వల్లే దేశంలో అత్యధిక తలసరి ఆదాయం గల రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది. దేశంలోనే మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ రూపుదిద్దుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశాం. తాను ఉన్నంత వరకూ నేరస్థులకు చోటు లేదన్నారు. నేరాలను కఠినంగా అణచివేస్తానని అన్నారు. సాంకేతికతతో పాటు సంఘ విద్రోహశక్తులపై దృష్టి పెట్టామని అన్నారు. క్వాంటం వ్యాలీ కింద ఏఐకి ప్రాధాన్యం ఇచ్చాం. ఏఐ ద్వారా ప్రపంచ వ్యాప్తగా తెలుగువారి సత్తా చాటాలి. ఏఐ వస్తే ఉద్యోగాలు పోతాయనేది అపోహ మాత్రమే. ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఇంటి నుంచే ధ్రువపత్రాలు పొందొచ్చు. ఎప్పటికప్పుడు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ చేస్తే ప్రపంచాన్ని జయించే పరిస్థితి వస్తుంది. దేశంలో మొట్టమొదటి సారిగా డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ ఏర్పాటు చేయబోతున్నాం' అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట

## జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ

## తొందపాటు చర్యలు వద్దని

## హైకోర్టు ఆదేశం

**అమరావతి,జూన్27(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట లభించింది. గుంటూరు జిల్లా జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందటంతో నమోదైన కేసులో జగన్ క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇక, తదుపరి విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్ సహా వైసీపీ నేతలు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ లు మీద ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. జగన్ ఈ కేసులో ఏ2గా ఉన్నారు. జగన్ తో పాటు కారులో ప్రయాణించిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి జగన్ పీఏ, మాజీ మంత్రి పేర్ని నాని, విడదల రజినిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఐదుగురు కూడా క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం పిటిషనర్లపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని వచ్చే మంగళవారానికి తదుపరి విచారణ వాయిదా వేసింది. ఇక, పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కారు ప్రమాదం జరిగితే కారు డ్రైవర్ కాకుండా ప్రయాణికులకు ఏం సంబంధం అని హైకోర్టు ప్రశ్నించింది. పర్మిషన్ సందర్భంగా కొన్ని కండిషన్స్ పాటించాలని చెప్పినా.. జగన్ పాటించలేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. చాలా జాగ్రత్తలు తీసుకున్నా కుంభ మేళాలో ప్రమాదం జరిగింది కదా? అని న్యాయస్థానం పేర్కొంది. ప్రమాదానికి ప్రయాణికులు ఎలా బాధ్యత వహిస్తారనీ న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సింగయ్య మృతి కేసులో జగన్ పర్యటనకు ఇచ్చిన పర్మిషన్ నిబంధనలకు ఉల్లంఘించినట్టు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. విచారణలో పోలీసులు సేకరించిన ఆధారాలు కోర్టుకు అందజేయానికి సమయం కావాలని ప్రభుత్వం కోరింది. సింగయ్య ప్రమాదానికి గురైన సమయంలో అంబులెన్స్ కి, పోలీసులకు సమాచారం ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. ఘటన జరిగినపుడు ఒక కారుగా చెప్పిన పోలీసులు తర్వాత ఎస్పీ వచ్చిన తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు అని చెప్పి సెక్షన్లు మార్చినట్టు కోర్టుకు జగన్ న్యాయవాదులు తెలిపారు. కేవలం రాజకీయ కక్ష సాధింపుతో ఈ కేసు నమోదు చేశారనీ జగన్ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. జగన్ కు సరైన బందోబస్తు ఇవ్వటం లేదని ఈ అంశంపై దాఖలైన 2 పిటిషన్లు హైకోర్టులో విచారణ దశలో ఉన్నాయని జగన్ న్యాయవాదులు కోర్టుకు చెప్పారు. జగన్ పర్యటనలో 3 కార్లు, 100 మందికి అనుమతి ఇస్తే వందల కార్లు, వేలమందితో పర్యటన జరిపారని ప్రభుత్వం కోర్టు దృష్టికి తెచ్చింది. జగన్ పర్యటనలో ముగ్గురు చనిపోయారని కానీ సింగయ్య మృతిపై మాత్రమే తాము కేసు నమోదు చేశామని కక్ష సాధింపు అయితే ముగ్గురు మృతికి సంబంధించి కేసు నమోదు చేసే వాళ్ళమని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది..

# నేను యోగా గురు అయితే.. బాబు రాజకీయ గురు

**అభివృద్ధిలో ఆయో విజనరీ నేత**

**సూపర్ కంప్యూటర్ లాంటి మేధస్సు ఆయన సొంతం**

**ఎపిలో టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా**

**బాబా రాందేవ్ వెల్లడి**

**విజయవాడ,జూన్27(సమయజ్యోతి):**

సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ఆనందానికి, యోగానికి భగవంతుడు పంపిన వరమని బాబా రామ్‌దేవ్ అభివర్ణించారు. తన నుంచి ఏ విధంగా యోగా నేర్చుకుంటారో.. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నుంచి మన దేశ రాజకీయ నాయకులు రాజకీయాలు నేర్చుకుంటారని ఆయన ఆకాంక్షించారు. అందరికి ఆర్గానిక్, లాంగివిటీ, ఇమ్యూనిటీ ఫుడ్‌ను అన్ని హోటల్స్‌లో అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. అలాగే యోగా, ఆయుర్వేదం, నేచురోపతి సర్వీసులు ఉచితంగా అందిస్తామన్నారు. హార్సలీ హిల్స్ నుంచి అరకు, రాజమండ్రి, సూర్యలంక తదితర ప్రాంతాల్లో తాను పర్యటించానని తెలిపారు. ఈ సేవలకు ఆ ప్రదేశాలు సరిపోతాయని వివరించారు. అయితే తాను దేశ విదేశాల్లో పర్యటించానని.. వీటన్నింటి కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత అందంగా ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో పతంజలి సంస్థ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విజనరీ నేతగా అభివర్ణించిన ఆయన, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధికి ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. సీఎం చంద్రబాబు కేవలం రాజకీయ నేత కాదు.. ఒక విజనరీ. ఆయనకు అభివృద్ధిపై స్పష్టమైన దృక్కోణం ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కనిపించిన అభివృద్ధికి ఆయనే కారణం. ఆయన దృక్పథం వల్లే ఈ రెండు రాష్ట్రాలు ముందడుగు వేశాయి అంటూ బాబా రాందేవ్ ప్రశంసించారు. ఇక రాష్ట్రంలో పతంజలి సంస్థ పెట్టుబడుల గురించి ఆయన మాట్లాడుతూ.. మేము ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టుతున్నాం. ఇది మా లాభాల కోసం కాదు, భారతదేశ అభివృద్ధి కోసం. అందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చేస్తున్నదే. త్వరలో హార్స్లీ హిల్స్ లో ఐకానిక్ వెల్నెస్ సెంటర్ స్థాపిస్తామని.. ఆ కేంద్రం ద్వారా ఆ ప్రాంతం జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటముపై గుర్తింపు పొందేలా చూస్తాం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించిన బాబా రాందేవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆ రాష్ట్రం భారత పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసడర్‌గా మారే రోజు దూరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టూరిజం రంగంలో కొనసాగుతున్న ఉత్సవాలను కూడా ఆయన ప్రశంసించారు. గతంలో తంలో తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చానని.. కానీ ఈ దృష్టితో ఎప్పుడు చూడలేదని చెప్పారు. ఏపీలో గోదావరి నది, సముద్రం ఉన్నాయని.. అలాగే దిండిలో హౌస్ బోట్ సైతం ఉందని వివరించారు. రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ వివాహం సైతం ఏపీలో చేయాల్సిందన్నారు. ఏపీలో అన్ని ఉన్నాయని చెప్పారు. ఏపీ వెడ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆయన ఆకాంక్షించారు. అందుకోసం ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. సనాతన ధర్మంలో వివాహం ఎలా చేసుకోవాలో ఇక్కడ ఏర్పాటు చేద్దామని బాబా రామ్‌దేవ్ పేర్కొన్నారు. దీంతో ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ వెండ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆకాంక్షించారు. అందుకోసం తాను ఉచితంగా ప్రచారం నిర్వహిస్తానన్నారు. ఇలాంటి కొత్త ఐడియాలు అందరికీ రావాల్సి ఉందని పేర్కొన్నారు. తాను పతాంజలి కోసమే కాదని.. భారతదేశం కోసం సైతం పని చేస్తానని వివరించారు. తన వయస్సు 65 ఏళ్లని బాబా రామ్‌దేవ్ గుర్తు చేశారు. అయితే మానసిక వయస్సు మాత్రం 25గా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బయోలాజికల్ ఏజ్ సైతం తగ్గుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ హోప్ అంటే చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. ఆయనకు సూపర్ కంప్యూటర్ లాంటి తెలివి ఉందని బాబా రామ్‌దేవ్ వివరించారు. హర్సలీ హిల్స్‌ను సైకియాట్రిక్ వెల్‌నెస్ సెంటర్‌గా ప్రపంచపటంలో నిలుపుతానని ఈ సందర్భంగా ప్రకటించారు. ఏపీ టూరిజంకు బ్రాండ్ అంబాసిడర్ కావడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఏపీ ఇంత అందంగా ఉంటుందని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసునన్నారు. గుజరాత్, మహారాష్ట్రతోపాటు హిందీ మాట్లాడే రాష్ట్రాలకు వెళ్లి... ఆంధ్రప్రదేశ్ గురించి వివరిస్తానని తెలిపారు. ప్రపంచం మొత్తానికి ఏపీ టూరిజంను పరిచయం చేస్తానన్నారు. ఏపీని వెల్‌నెస్‌లో ప్రపంచంలోనే గొప్పగా చేస్తానని హామీ ఇచ్చారు. హర్సలీ హిల్స్, అరకులో వాతావరణం చాలా బావుంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల వాతావరణాలు ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ఎగ్జిక్యూషన్ విషయంలో మరెవరు లేరన్నారు.



# రెండో టెస్టులో బుమ్రా ఆడేది అనుమానం!!




మూలిగే నక్క మీద తాటి పండు పడినట్లు అయింది టీమిండియా తాజా పరిస్థితి. ఇప్పటికే తొలి టెస్టులో ఓడిపోయన బాధలో ఉన్న భారత జట్టుకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా సేవలు దూరం కానున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ఐదు టెస్టుల సిరీస్ లో కేవలం మూడింటిలోనే తను ఆడించనున్నట్లు కోచ్ గౌతం గంభీర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తొలి టెస్టు తర్వాత రెండో టెస్టులో తను ఆడేది అనుమానంగా ఉందని బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి. జూలై 2 న బర్మింగ్ హామ్ లో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే బుమ్రా ఆడకపోతే అతని స్థానంలో ఎవరు ఆడేది అనేదానిపై సంధిగ్ధం నెలకొంది. లెఫ్టార్మ్ పేసర్ అర్షదీప్ సింగ్, ఆకాశ్ దీప్ సింగ్ లలో ఒకరిని ఆడించే అవకాశముంది. ఇక తొలి టెస్టులో భారీగా పరుగులు సమర్పించుకున్న ప్రసిధ్ కృష్ణను కూడా పక్కన పెట్టే అవకాశముంది. ఇక ప్లేయింగ్ లెవన్ లో పలు మార్పులు ఉండే అవకాశమున్నట్లు సమాచారం. మూడో నెంబర్లో సాయి సుదర్శన్ కు బదులుగా కరుణ్ నాయర్ ను ఆడించడంతోపాటు పేస్ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ ప్లేస్ లో తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డిని బరిలోకి దించవచ్చు. మరో బ్యాటర్ కావాలనుకుంటే సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ లో ఒకరిని ఆడించవచ్చు. తొలి టెస్టులో భారత బౌలర్లలో బుమ్రా మాత్రమే రాణించాడు. తొలి ఇన్నింగ్స్ లో ఐదు వికెట్లు తీసి ఇంగ్లాండ్ కు ముకుతాడు వేశాడు. తను చాలా ఎకానమీతో బౌలింగ్ చేసి ఇంగ్లాండ్ లో కాస్త కంగారూ పుట్టించాడు. తొలి టెస్టు ఓటమిలో ఉన్న టీమిండియాకు బుమ్రాను రెండో టెస్టులో ఆడించాలని మాజీలు సూచిస్తున్నారు. బర్మింగ్ హామ్ లో బుమ్రా ఆడకపోతే చాలా కష్టమని, ఒకవేళ ఆ టెస్టులో ఓడిపోతే 2-0తో వెనుకంజలో ఉండి, పుంజుకోవడం కష్టమని వ్యాఖ్యానించాడు. రెండో టెస్టుకు, తొలి టెస్టుకు మధ్య గ్యాప్ వారానికపైగా ఉండటంతో బుమ్రాను ఆడిస్తే మంచిదని పేర్కొన్నాడు. కావాలంటే వ్యవధి తక్కువగా ఉన్న మూడో టెస్టును బుమ్రా స్కిప్ చేస్తే సరిపోతుందని తెలిపాడు. మరోవైపు ఐదు టెస్టులను ఆడించాలని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయపడగా, గంభీర్ దాన్ని కొట్టిపారేశాడు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా బుమ్రాను మూడు టెస్టులు మాత్రమే ఆడిస్తామని నిర్ణయమైపోయిందని, ఇప్పుడు దాన్ని మార్చే అవకాశం లేదని తెలిపాడు. మున్ముందు చాలా క్రికెట్ ఆడాల్సి ఉండటంతో బుమ్రా సేవలు అవసరమని వివరణ ఇచ్చాడు. ఏదేమైనా ఇంకా ఆరు రోజుల సమయం ఉండటంతో బుమ్రా రెండో టెస్టు ఆడటంపై ఉత్కంఠ నెలకొంది.

# అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం

తన జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అండర్ 19 వన్డే సిరీస్‌లో భారత్ తరపున వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే ఓపెనింగ్ దిగారు. పరుగుల వరద పారించి.. ఇంగ్లాండ్‌పై తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. జూన్ 27న హోవ్‌లో భారత్, ఇంగ్లాండ్ అండర్ 19 జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. దీనికి ముందు వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రేతో కలిసి 3 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్ దిగాడు. ఆ 3 మ్యాచ్‌ల్లో, వారిద్దరూ కలిసి 81 బంతుల్లో 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సమయంలో వారిద్దరూ కలిసి 25 బౌండరీలు కొట్టారు. అందులో 5 సిక్సర్లు, 8 ఫోర్లు వైభవ్ సూర్యవంశీ.. 12 ఫోర్లు ఆయుష్ మాత్రే బాదాడు.ఇప్పటివరకు మూడు %ఖ19 ాణ×%లలో తన కెప్టెన్‌తో కలిసి 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన వైభవ్ సూర్యవంశీ.. మొత్తంగా 5 సిక్సర్లు, 20 ఫోర్లతో ఇంగ్లాండ్‌కు సవాల్ విసిరారు. హోవ్‌లో జరగనున్న %ాణ×% భారత అండర్ 19 జట్టు తరపున వైభవ్, ఆయుష్ ఓపెనింగ్ నాలుగోసారి దిగబోతున్నారు. అంతకుముందు వీరిద్దరూ కలిసి ఓపెనింగ్ చేసిన మూడు మ్యాచ్‌లు బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంకలతో జరిగాయి. ఇంగ్లాండ్ %ఖ%19 జట్టుతో ప్రారంభం కానున్న సిరీస్ అనేక విధాలుగా ప్రత్యేకమైనదని చెప్పాలి. కుడిచేతి వాటం ఆయుష్ మాత్రే, ఎడమచేతి వాటం వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఈసారి వీక్షకులను ఆకట్టుకుంటుంది అనడంలో సందేహం లేదు.





## అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ

ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. తన జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అండర్ 19 వన్డే సిరీస్‌లో భారత్ తరపున వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే ఓపెనింగ్ దిగారు. పరుగుల వరద పారించి.. ఇంగ్లాండ్‌పై తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. జూన్ 27న హోవ్‌లో భారత్, ఇంగ్లాండ్ అండర్ 19 జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. దీనికి ముందు వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రేతో కలిసి 3 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్ దిగాడు. ఆ 3 మ్యాచ్‌ల్లో, వారిద్దరూ కలిసి 81 బంతుల్లో 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సమయంలో వారిద్దరూ కలిసి 25 బౌండరీలు కొట్టారు. అందులో 5 సిక్సర్లు, 8 ఫోర్లు వైభవ్ సూర్యవంశీ.. 12 ఫోర్లు ఆయుష్ మాత్రే బాదాడు.ఇప్పటివరకు మూడు %ఖ19 ాణX%లలో తన కెప్టెన్‌తో కలిసి 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన వైభవ్ సూర్యవంశీ.. మొత్తంగా 5 సిక్సర్లు, 20 ఫోర్లతో ఇంగ్లాండ్‌కు సవాల్ విసిరారు. హోవ్‌లో జరగనున్న %ాణX% భారత అండర్ 19 జట్టు తరపున వైభవ్, ఆయుష్ ఓపెనింగ్ నాలుగోసారి దిగబోతున్నారు. అంతకుముందు వీరిద్దరూ కలిసి ఓపెనింగ్ చేసిన మూడు మ్యాచ్‌లు బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంకలతో జరిగాయి. ఇంగ్లాండ్ %ఖ%19 జట్టుతో ప్రారంభం కానున్న సిరీస్ అనేక విధాలుగా ప్రత్యేకమైనదని చెప్పాలి. కుడిచేతి వాటం ఆయుష్ మాత్రే, ఎడమచేతి వాటం వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఈసారి వీక్షకులను ఆకట్టుకుంటుంది అనడంలో సందేహం లేదు.

# త్వరలోనే టీమిండియా ఆసీస్ పర్యటన

## రోహిత్ ,కోహ్లీలు జట్టులో చేరే అవకాశం

ప్రతిష్ఠాత్మక టీ 20 ప్రపంచకప్ కు ముందు భారత జట్టు ఎక్కువగా టీ20లు, వన్డేలు ఆడడంపైనే దృష్టి సారించింది. ఈ క్రమంలోనే టీమిండియా ఆస్ట్రేలియాలోనూ పర్యటించనుంది. అక్కడ ఆతిథ్య జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతుంది. వన్డే సిరీస్ అక్టోబర్ 19, 2025న పెర్త్ నుండి ప్రారంభమై అక్టోబర్ 25న సిడ్నీలో ముగుస్తుంది. ఆశ్చర్యకరంగా ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్‌ల అన్ని మ్యాచ్‌ల టిక్కెట్లు అమ్ముడయ్యాయని వార్తలు వస్తున్నాయి. బహుశా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డే సిరీస్‌లో ఆడనుండడం దీనికి కారణం కావొచ్చు.వన్డే సిరీస్..

**తొలి వన్డే: అక్టోబర్ 19 - పెర్త్ స్టేడియం**

**రెండో వన్డే: అక్టోబర్ 23 - అడిలైడ్ ఓవల్**

**మూడో వన్డే: అక్టోబర్ 25 - సిడ్నీ క్రికెట్ స్టేడియం**

వన్డే సిరీస్ తర్వాత, రెండు జట్లు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడతాయి, ఇది అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో ప్రారంభమై నవంబర్ 8న బ్రిస్బేన్‌లో ముగుస్తుంది. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ సిరీస్, రాబోయే టీ20 ప్రపంచ కప్‌కు సన్నద్ధమయ్యేందుకు మంచి అవకాశం.






# కేఎల్ రాహుల్ కమిట్మెంట్ అమోఘం..

భారత దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెడ్ బాల్ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో కేఎల్ రాహుల్ జట్టులో సీనియర్ మోస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. తొలి టెస్టులో సీనియర్ గా తన టెంపర్ మెంట్ ను చూపించాడు. ఫస్ట్ ఇన్నింగ్స్ లో 42 పరుగులు చేసిన రాహుల్, రెండో టెస్టులో అద్భుత సెంచరీతో (137 రన్స్)తో అదరగొట్టాడు. అయితే ఇటీవలే బిడ్డకు తండ్రి అయిన రాహుల్.. ఇంగ్లాండ్ టూర్ ను స్కిప్ చేయకుండా, తన కమిట్మెంట్ ను చూపించాడు. ఈ మ్యాచ్ లో సినీయర్ ప్లేయర్ గా తన విలువేంటో చాటి చెప్పాడు. తాజాగా అతనిపై మాజీ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ హేమంగ్ బదానీ ప్రశంసలు కురిపించాడు. కమిట్మెంట్ విషయంలో రాహుల్ అద్భుతమైన వ్యక్తని పేర్కొన్నాడు. నిజానికి గత మార్చిలోనే రాహుల్ ఒక బిడ్డకు తండ్రి అయ్యాడని, ఐపీఎల్ ఆడుతూ, ఆ తర్వాత ఇంగ్లాండ్ టూర్ కు ముందుగానే వచ్చాడని బదానీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ తో మ్యాచ్ కు ముందు ఇంట్రా స్క్వాడ్ మధ్య జరిగిన గేమ్ లో నూ పార్టిసిపేట్ చేశాడని తెలిపాడు. కావాలనుకుంటే సీనియర్ ప్లేయర్ గా ఈ మ్యాచ్ ను స్కిప్ చేసి, నేరుగా తొలి టెస్టులోనే ఆడేవాడని, అయితే కమిట్మెంట్ తోనే తను జట్టుతో పాటే వచ్చాడని తెలిపాడు. ఇక గతేడాది బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఓపెనర్ గా ఆడి సత్తా చాటినప్పటి నుంచి, రాహుల్ ఇదే స్థానంలో ఆడుతున్నాడు. ఇప్పటివరకు తన బ్యాటింగ్ ఆర్డర్ పై స్పష్టత లేదు. అయితే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించడంతో తనకెంతో ఇష్టమైన ఓపెనింగ్ పొజిషన్ ను తను అస్వాదిస్తున్నాడు. ప్రస్తుత జట్టు యువరక్తంతో నిండి ఉందని, సీనియర్ ప్లేయర గా రాహుల్ వారికి మార్గదర్శకం చేస్తున్నాడని బదాని పేర్కొన్నాడు. కరుణ్ నాయర్ తప్ప మిగతా బ్యాటర్లు 30వ పడిలోపలే ఉన్నారని, ఇంగ్లాండ్ లో రాణించేందుకు అవసరమైన సలహాలు సూచనలు, మెళకువలు వారికి రాహుల్ నేర్పిస్తున్నట్లు చెప్పాడు. ముఖ్యంగా యశస్వి జైస్వాల్, కెప్టెన్ శుభమాన్ గిల్, నితీశ్ రెడ్డి, సాయి సుదర్శన్ లాంటి వారికి అందుబాటులో ఉంటూ, వారికి అవసరమైన గైడెన్స్ ఇస్తున్నాడని తెలిపాడు. మరోవైపు ఈ పర్యటనలో తొలి టెస్టులో రాహుల్ రాణించడంపై బదానీ ఆనందం వ్యక్తం చేశాడు. ఇక గతంలోనూ ఇక్కడ ఆడిన అనుభవం ఉన్న రాహుల్ మరింతగా రాణిస్తాడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గతేడాది సినీ నటుడు సునీల్ షెట్టి కూతురు, మాజీ హీరోయిన్ ఆతియా షెట్టిని రాహుల్ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.


# భక్తిరసాన్ని ఈ తరానికి పంచిన కన్నప్ప

## నీటీనటులంతా బాగా మెప్పించిన చిత్రం




మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా భారీ తారాగణంతో రూపొందిన...సినీ ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూసిన 'కన్నప్ప' చిత్రం ఎట్టకేలకు థియేటర్‌లో విడుదలైంది. అలనాటి కృష్ణంరాజు 'భక్తకన్నప్ప'కు విష్ణు 'కన్నప్ప'లో ఉన్న కొత్తదనం ఏమిటి... ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ తదితర నటీనటుల అతిథి పాత్రలు సినిమాకు ఎలాంటి అదనపు బలాన్ని ఇచ్చాయన్న ఆసక్తి ఆదినుంచి ప్రేక్షకుల్లో ఉంది. మహాకవి ధూర్జటి రాసిన కథ ఆధారంగా ఈ సినిమా రూపుదిద్దుకుంది. అడవిలో ఓ చిన్న గూడెంలో పుట్టి పెరిగిన తిన్నడు (మంచు విష్ణు) చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో అన్నీ తానై పెంచుతాడు తండ్రి నాథనాథుడు (శరత్‌కుమార్). తిన్నడు తన చిన్ననాట జరిగిన ఓ సంఘటనతో నాస్తికుడిగా మారిపోతాడు. దేవుడు లేడని నమ్ముతుంటాడు. విలు విద్యలో తిరుగులేని తిన్నడు తానుండే గూడెంతోపాటు, చుట్టుపక్కల గూడేలకు ఏ ఆపద వచ్చినా ముందుంటాడు. ఆ గూడేల్లో అనాదిగా ఓ ఆనవాయితీ ఉంటుంది. ఆపద వచ్చిన ప్రతిసారీ అందరూ క్షేమంగా ఉండాలని అక్కడ వెలసిన అమ్మవారికి ఒకరిని బలి ఇస్తుంటారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించి గూడెం నుంచి బహిష్కరణకి గురవుతాడు తిన్నడు. మనసిచ్చిన నెమలి (ప్రీతి ముకుందన్) అతని వెంట నడుస్తుంది. అలా నాస్తికుడిగా వెళ్లిన తిన్నడు, గొప్ప శివ భక్తుడిగా ఎలా మారిపోయాడు? తిన్నడు అలా మారిపోవడానికి కారకుడైన రుద్ర ఎవరు? తిన్నడు భక్తుడిగా మారిపోయాక తన శివయ్య కోసం ఏం త్యాగం చేశాడు? అతనికి భక్త కన్నప్పగా పేరు రావడం వెనక కథేమిటి? పార్వతీదేవి శ్రీకాళహస్తిలో జ్ఞాన ప్రసూనాంబికగా ఎలా వెలసింది?ఎవరి చూపు పడనీయకుండా వాయులింగాన్ని కాపాడుకుంటూ వస్తున్న మహాదేవశాస్త్రి (మోహన్‌బాబు)ఎవరు?తదితర విషయాల్ని హృద్యంగా చిత్రీకరించారు. నేటి తరానికి అర్థమయ్యే రీతిలో కన్నప్పను తెరకెక్కించారు. భక్త కన్నప్ప జీవిత కథ చాలామందికి తెలిసిందే. ఇదివరకే తెరకెక్కి, విజయాన్ని అందుకున్న గొప్ప కథ. భక్తి, భావోద్వేగాలే ఇందులో కీలకం. కన్నప్ప జీవితంలోని భక్తి సారాన్ని తెరపైకి తీసుకురావడంలో ఈ చిత్రం విజయవంత మైంది. ఈ తరాన్ని ఆకట్టుకునేలా బలమైన సాంకేతిక హంగులు, అడుగడుగునా ఆకర్షించే తారాగణంతో ఈ సినిమాని తీర్చిదిద్దారు. ప్రథమార్ధం సినిమా తిన్నడులోని వీరుడిని ఆవిష్కరించగా, ద్వితీయార్ధం అతనిలోని భక్తుడిని తెరపై చూపించింది. ముఖ్యంగా సెకండాఫ్ ఈ సినిమాని మరో స్థాయిలో నిలబెడుతూ, భక్త కన్నప్ప జీవితకథకి పూర్తిగా న్యాయం చేసింది. తిన్నడు బాల్యంతో అసలు కథ మొదలవుతుంది. చిన్నప్పటి తిన్నడుగా మంచు విష్ణు తనయుడు అవ్రామ్ తెరపై సందడి చేశారు. శ్రీకాళహస్తి పురాణాన్ని చెప్పే పాటలో మంచు విష్ణు కుమార్తెలు కనిపిస్తారు. గూడెంలో తిన్నడు జీవితం, అతని సాహసాలు, నెమలితో ప్రేమాయణం, మధ్యమధ్యలో పార్వతీ పరమేశ్వరుల ముచ్చట్లతో ప్రథమార్ధం సాగిపోతుంది. విరామానికి ముందు సన్నివేశాలు సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. తిన్నడుకీ, ద్వాపరయుగానికీ మధ్య సంబంధాన్ని ఆవిష్కరించే సన్నివేశాలు, కిరాతుడిగా మోహన్‌లాల్ పాత్ర పరిచయం ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. ద్వాపరయుగంలో తిన్నడు, కిరాతుడు ఎవరనే సన్నివేశాలు మొదలుకొని వాయులింగం చుట్టూ తిరిగే ఎపిసోడ్.. తిన్నడు, అతని తండ్రి నేపథ్యంలో వచ్చే భావోద్వేగ సన్నివేశాలు, తన తండ్రిని చంపిన శత్రువుపై తిన్నడు చేసిన యుద్ధం... ఇలా ప్రతిదీ ఆసక్తికరమే. ఇదంతా ఒక ఎత్తయితే, ప్రభాస్ వచ్చాక సినిమా మరో ఎత్తు. తిన్నడు భక్తుడిగా మారిపోయే కీలకమైన ఆ సన్నివేశాలు సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తాయి. ప్రభాస్‌కీ విష్ణుకీ మధ్య సంభాషణలు చాలా బాగుంటాయి. ప్రభాస్ ప్రశాంతంగా కనిపిస్తూనే రుద్ర పాత్రతో కట్టిపడేస్తాడు. విష్ణు కూడా లీనమై నటించారు. ఇక పతాక సన్నివేశాలు కథలోని అసలు సిసలు భక్తి కోణాన్ని ఆవిష్కరిస్తాయి. బలమైన తారాగణం ఉన్న ఈ సినిమాలో ప్రతి పాత్ర కీలకం కావడంతో ప్రతి ఒక్కరూ ఆయా పాత్రలపై బలమైన ప్రభావం చూపించారు. తిన్నడుగా తనలోని వీరత్వాన్ని చూపించిన మంచు విష్ణు.. భక్తుడిగా మారాక మరింత ఎమోషన్ పంచారు. ఆయన పలికిన సంభాషణలు, ప్రదర్శించిన హావభావాలు మెప్పిస్తాయి. పతాక సన్నివేశాల్లో ఆయన నటన గొప్ప భావోద్వేగాల్ని పండించింది. ప్రభాస్ రాకతో ఈ సినిమా మరోస్థాయికి వెళుతుంది.కేవలం సంభాషణ లతోనే ఆయన విజిల్స్ కొట్టిస్తారు. రుద్ర పాత్ర ప్రభావం అలాంటిది. శివపార్వతుల్లా అక్షయ్ కుమార్, కాజల్ కనిపిస్తారు. మోహన్‌బాబు, మోహన్‌లాల్ అతిథి పాత్రల్లా కాసేపే మెరిసినా సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తారు. శరత్‌కుమార్ పాత్ర, నటన ఆకట్టుకుంటుంది. ప్రీతి ముకుందన్ నెమలి పాత్రలో ఆమె అందంతోనూ కట్టిపడేస్తుంది. పాటలతో అందరి దృష్టినీ ఆకర్షించింది. ముఖేష్‌రుషి, మధుబాల, దేవరాజ్ తదితరులు గూడేల పెద్దలుగా కనిపిస్తారు. బ్రహ్మానందం చిన్న పాత్రలోనే కనిపిస్తారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ఛాయాగ్రాహకుడు షెల్డన్ చౌ విజువల్స్ మెప్పిస్తాయి. సింహభాగం సినిమాని న్యూజిలాండ్‌లో సహజమైన లొకేషన్లలో తీశారు. స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన పాటలు మెప్పిస్తాయి. పాటల్లోనూ సాహిత్యం బాగుంది. నిర్మాణం ఉన్నతంగా ఉంది. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ భక్తి ప్రధానమైన ఈ కథని చెప్పడంలో స్పష్టత











## మా అన్న అదరగొట్టేశాడు : మంజు మనోజ్

తన సోదరుడు, నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప'పై తన అభిప్రాయాన్ని తెలియజేశారు నటుడు మంచు మనోజ్. హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్‌లో సినిమా చూసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సినిమా చాలా బాగుందని చెప్పారు. ముఖ్యంగా క్లైమాక్స్ సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. 'సినిమా చాలా బాగుంది. నేను అనుకున్న దానికంటే వెయ్యి రెట్లు బాగా వచ్చింది. చివరి 20 నిమిషాలు అదిరిపోయింది. ప్రభాస్ వచ్చిన తర్వాత నుంచి సినిమా మరో స్థాయికి వెళ్తుంది. ప్రభాస్ యాక్టింగ్ అదిరింది. అన్న కూడా ఇంత బాగా చేస్తారని అస్సలు ఊహించలేదు. ఈ సినిమా ఘన విజయాన్ని అందుకోవాలని ప్రార్థిస్తున్నా. మీ శ్రమకు తగిన ఫలితం దక్కాలని, పెట్టిన డబ్బు రెట్టింపుగా తిరిగి రావాలని కోరుకుంటున్నా' అని మనోజ్ తెలిపారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలు తనను భావోద్వేగానికి గురిచేశాయన్నారు. తన తండ్రి మోహన్‌బాబు యాక్టింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' రూపొందింది. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు.



## గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి రష్మిక కొత్త పాత్రలో మైసా మూవీ

'కుబేర'తో తాజాగా న్ని సొంతం చేసుకున్న రష్మిక ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. టైటిల్ పోస్ట్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్ నిర్మిస్తోంది. 'ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి'..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. 'నేను ఎప్పుడూ కొత్తది, భిన్నమైనది, ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగుపెట్టని ప్రపంచం. ఇప్పటి వరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే..' అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు.ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.




EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685